# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :135 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: మంగళవారం 23-07-2024 | పేజీలు:4 వెల: 2.00


## వైన్స్ లో చోరీ..4 లక్షల విలువ మద్యం, 15వేల నగదు మాయం

జైనూర్, కొమరం భీం అసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యు) మండలంలోని రాగాపూర్ పిట్టగూడ ఎక్స్ రోడ్ లోని శ్రీ సాయి వైన్స్ లో గుర్తుతెలియని దొంగలు సోమవారం తెల్లవారుజామున వైన్స్ సెటర్లు పగలగొట్టి అందులో ఉన్న 4 లక్షల విలువ చేసే మద్యం 15 వేల నగదును చోరీ జరిగినట్లు వైన్స్ నిర్వాహకులు జాదవ్ ధరమ్ సింగ్ తెలిపారు.ఈ చోరీ విషయం పోలీసులకు సమాచారం ఇవ్వగా.. ఇవాళ ఉదయం జైనూర్ సీఐ అంజయ్య, సిర్పూర్ (యు) ఏఎస్ఐ వచ్చి పరిశీలించినట్లు నిర్వాహకులు తెలిపారు. డాగ్స్ స్క్వాడ్, క్లూస్ టీం తో తనిఖీలు చేయిస్తామని సీఐ అంజయ్య తెలిపినట్లు వైన్స్ నిర్వాహకులు జాదవ్ ధరమ్ సింగ్ తెలిపారు. వైన్స్ లో చోరీ జరగడం ఇదే మొదటిసారి.వైన్స్ లో దొంగతనం పై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ సాగించారు.

## ఈసారి సమృద్ధిగా వర్షాలు.. పాడిపంటలు.. భవిష్యవాణిలో స్వర్ణలత



హైదరాబాద్: సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాలు ఘనంగా జరుగుతున్నాయి. రెండో రోజు తెల్లజాము నుంచే ఆలయానికి భక్తులు క్యూ కట్టారు. వడి బియ్యం, చీర సారెలతో భక్తులు అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు. పచ్చి కుండపై నిలబడి మాతంగి స్వర్ణలత భవిష్యవాణి (రంగం భవిష్యవాణి) వినిపించారు. 'నాకు సంతోషంగా ఉంది. నాకు కావాల్సిన పూజలన్నీ అందించారు. బాలికలు, యువతులు, మహిళలు ఇలా ఎవరు బోనం సమర్పించినా స్వీకరిస్తా. పంటలు బాగా పండుతాయి. వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి. కోరినన్ని వర్షాలు కురుస్తున్నాయి. నన్ను చూడాలంటే 48 గంటలు కష్టం అంటున్నారు. ఆమాత్రం కష్టపడలేరా?. ఏమి తెచ్చినా ఆనందంగా తీసుకుంటా.

అద్భుతమైన కూల్ గాడ్జెట్‌లు

ఎలాంటి వ్యాధులు రాకుండా కాపాడుతా. ప్రజలను చల్లగా కాపాడుకుంటా. ప్రజలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటా. నా రూపాన్ని పెట్టండి. నారూపాన్ని తప్పకుండా పెట్టుకుంటా, నిలబెట్టుకుంటా. నా గ్రామ ప్రజలందరూ చల్లగా సాగుతున్నారు.. అంటూ స్వర్ణలత భవిష్యవాణిలో చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్.ఎస్. శాంతి కుమారి, పెద్ద సంఖ్యలో భక్తులు ఉన్నారు.

రంగం

కాగా, రంగం నేపథ్యంలో మహంకాళి అమ్మవారి దర్శనాలను అధికారులు నిలిపివేశారు. అంతకుముందు అంబారీ ఊరేగింపు అందరినీ ఆకట్టుకున్నది. సాయంత్రం 7 గంటలకు ఫలహారం బండ్ల ఊరేగింపుతో బోనాల జాతర ముగియనుంది.

## వర్షాలపై ప్రజలు,అధికారులు అప్రమత్తంగా ఉండాలి



వరంగల్, జులై 22 : జిల్లాలో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, వచ్చే 3 రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. సోమవారం మంత్రి వరంగల్ క్యాంప్ కార్యాలయం నుండి హనుమకొండ వరంగల్ జిల్లా కలెక్టర్లు, సిటీ పోలీస్ కమిషనర్, అడిషనల్ కలెక్టర్లు డీసీపీలు, సంబంధిత శాఖల జిల్లా, మండల అధికారులు, తహసీల్దార్లతో జూమ్ ద్వారా సమావేశం నిర్వహించి సమర్థవంతంగా నిర్వహణకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ అధికారులు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా ఉంటూ అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పునరావస కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేసి ప్రజలకు తరలించేలా పూర్తి సన్నదతో ఉండాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని చెరువులు నిండి ఉన్నందున, ఆయా లోతట్టు ప్రాంతాల్లో ముందస్తుగా పునరావస కేంద్రాలను సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా, మండల అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ముఖ్యంగా తహసీల్దారులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో తిరుగుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. జలమయమయ్యే ప్రాంతాల్లో నిర్వాసితులైన ప్రజలకు భోజనం, వృద్ధులకు పండ్లు, పిల్లలకు ఓఆర్ఎస్ పాకెట్లు పంపిణీ చేయాలన్నారు.చెరువులు నిండి వంకలన్నీ ఉధృతంగా ప్రవహించనున్న నేపథ్యంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు తమ మండల పరిధిలోని గ్రామాలు జలమయమయ్యే ప్రాంతాల్లో ఎటువంటి ఆటంకాలు కలగకుండా పర్యవేక్షిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద సంకేత బోర్డులు పెట్టాలన్నారు. అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా వరద ఉద్ధృతితో రోడ్లు తెగిపోయి ఉదృతంగా ప్రవహించిన ఆయా ప్రాంతాల్లో ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని బ్యారికలు ఇతర పరికరాలు ఏర్పాటు చేసి ప్రమాదాల బారిన పడకుండా చూడాలన్నారు. వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయ్యే అవకాశం ఉంటుందని, కావున రోడ్డు రవాణా విద్యుత్ సరఫరాలో అంతారం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా రెవెన్యూ, విద్యుత్, రోడ్ల భవనాల శాఖ అధికారులు సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.నీటిపారుదల శాఖ అధికారులు చెరువులు, కుంటలలోని నీటిమట్టాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేస్తూ క్లోరినేషన్ చేపట్టాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు వారి వారి పరిధిలోని చెరువులను నిత్యం పర్యవేక్షిస్తూ ఏదైనా అత్యవసర మరమ్మతులు ఉన్నచో యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలన్నారు. వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న దృష్ట్యా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పారిశుద్ధ్య, ఆరోగ్య సమస్యల పరంగా మరింత క్లిష్టమైనవని, అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ ముంపు సమస్యలపై శ్రద్ధ వహించాలన్నారు. ఏమైనా అత్యవసర పరిస్థితులను తన దృష్టికి కానీ జిల్లా కలెక్టర్ల దృష్టికి కానీ తీసుకురావాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. అత్యవసర సహాయం కోసం ప్రజలు వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టరేట్ 1800 425 3434, 9154225936, 1800 425 1115 గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 1800 425 1980, 9701999676 విద్యుత్ కు సంబంధించిన సమస్యలను పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో 1800 425 0028 ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లకు సంప్రదించాలని మంత్రి కొండా సురేఖ కోరారు. ఈ జూమ్ మీటింగ్ లో వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద,పీ ప్రావీణ్య, వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీసీపీలు, డీఎంహెచ్ ఓ, జిల్లా పరిషత్ సీఈవో, జిల్లా అగ్నిమాపక నివారణ అధికారి, జిల్లా,మండల అధికారులు తహసీల్దారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## 'ముసురు'కున్న వాన.. మరో 3 రోజులు భారీ వర్షాలు

హైదరాబాద్,బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా తెలంగాణ వ్యాప్తంగా మూడు రోజుల నుంచి వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం కూడా పలు జిల్లాల్లో ఎడతెరిపిలేని కుండపోత వర్షం కురిసింది. ఆయా జిల్లాల్లోని చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంలకు భారీగా వరద నీరు చేరడంతో మత్తళ్లు పోస్తున్నాయి. గ్రామాలు, పట్టణాల్లో వరద ధాటికి అంతర్గత రోడ్లు తెగిపోయి ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరి స్థానికులు ఇబ్బందులు పడ్డారు. పలు గ్రామాలకు ఇండ్లు తడిసి కూలిపోయాయి.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వర్షం దంచికొడుతోంది. మూడు రోజుల క్రితం మొదలై వదలకుండా కుండపోత పోస్తున్నది. కోనరావుపేట మండలం మామిడిపల్లిలో పాముగారి రమేశ్ పెంకుటిల్లు కూలిపోయింది. మల్లాపూర్ మండల కేంద్రం దామెర నరేశ్ ఇల్లు కూలిపోగా తహసీల్దార్ వీర్‌సింగ్ పరిశీలించారు. మంథని మున్సిపాలిటీ పరిధిలోని బోయినిపేట(తెనుగుగూడెం)లో కుంట సమ్మక్క, సందీప ఇల్లు కూలిపోయింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను ముసురు వాన వీడటం లేదు. కుండపోత వానలతో ప్రాణహిత, గోదావరి నదులకు వరద పోటెత్తుతోంది.ఓసీపీల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామ పంచాయతీని బారెగూడలో రోడ్డు బురదమయం కాగా.. గ్రామస్థులు వరి నాటు వేసి నిరసన తెలిపారు. చింతలమానేపల్లి దిందా-కేతిని వాగు ఉప్పొంగడంతో దిందా ప్రజలు మూడు రోజులుగా జలదిగ్బంధంలోనే ఉన్నారు. కొండపల్లి గ్రామంలో గొల్లవాగుపై శిథిలావస్థలో ఉన్న లేవల్ వంతెనలో కోడె పడి మృతి చెందింది. సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో ఎడతెరపిలేకుండా వర్షాలు పడుతుండటంతో తాజా సింగరేణిలోని 20 ఓసీపీల్లో బొగ్గు ఉత్పత్తి, ప్రైవేట్ కాంట్రాక్టు సంస్థలకు అప్పగించిన మట్టి తవ్వకాలు, రవాణా పూర్తిగా నిలిచిపోయాయి. శ్రీరాంపూర్ ఏరియాలో 5 రోజుల్లో రూ.4.5 కోట్ల నష్టం వాటిల్లినట్టు అధికారులు తెలిపారు. వరంగల్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభించింది. లో లెవల్ కల్వర్టులపై నుంచి వరదనీరు పెద్ద ఎత్తున ప్రవహిస్త అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.గర్మిళ్లపల్లి, ఓడేడుతోపాటు బూర్నపల్లి, కిష్టంపేట మధ్య మానేరు వరద ఉధృతికి తాత్కాలికంగా వేసిన మట్టి రోడ్డు కొట్టుకుపోయింది. పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. భూపాలపల్లి మండలం మోరంచపల్లి సమీపంలో మోరంచ వాగు ఉధృతి రోజురోజుకూ పెరుగుతున్నది. మొదటి ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహిస్తున్నదని, వరద ప్రవాహం ఇలాగే కొనసాగితే, ప్రజలు పునరావాస



కేంద్రాలకు తరలించాలని అధికారులను కలెక్టర్ రాహుల్ శర్మ గుర్తించారు. భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి ఓసీ-2, 3 గనుల్లోకి భారీగా వరదనీరు, మట్టి చేరడంతో నీటి గనులు బురదయమై బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలిగింది. తాడిచర్ల జెన్కో ఆధ్వర్యంలో చేపడుతున్న ఏ ఎమ్మార్ కంపెనీలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. వరంగల్ బల్దియా ప్రధాన కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు.రెస్క్యూ బృందాలను సిద్ధం చేశారు. డీఆర్ఎఫ్ బృందాలను అప్రమత్తం చేశారు. వరంగల్ దేశాయిపేట చిన్న వడ్డేపల్లి చెరువు నిండడంతో లోతట్టు ప్రాంతాల్లోని కలెక్టర్ సత్యశారద, అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. పశువులను మేపడానికి పొలాల్లోకి వర్షానికి తడిసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం లెంకలగడ్డ గ్రామానికి చెందిన పంతంగి లస్మయ్య(55) మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. జనగామ జిల్లా వడ్లకొండలో పాతగోడ కూలి గుండె రమ (38) మృతి చెందింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో చెరువులు, వాగులు అలుగులు పోస్తున్నాయి. నిజామాబాద్ ఏర్పాటు మోర్తాడ్, ధర్మోర మొండివాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గాండ్లపేట శివారులో వరదకాలువ పక్కన పంటలు నీటమునిగాయి. నవీపేట వారి ఫత్తేనగర్, కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం బోనాల్ తండా, కామారెడ్డి జిల్లాలో 47వ వార్డులో ఇండ్లు కూలిపోయాయి. ఉమ్మడి మెదక్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల వ్యాప్తంగా ముసురు కురుస్తున్నది. పినపాక మండలంలో చేపల వేటకు వెళ్లి చెరువులో మునిగి ఓ వ్యక్తి గల్లంతయ్యాడు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మూడు రోజులుగా కురుస్తున్న ముసురు వర్షానికి ప్రజలు బయటకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు.

## రుణమాఫీ కానీ రైతులందరికీ గుడ్‌న్యూస్ చెప్పిన మంత్రి..





హైదరాబాద్, తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని ఒక్కొక్కొటిగా అమలు చేస్తూ వస్తోంది. ఇందులో భాగంగానే రైతురుణమాఫీ చేసి రైతులతో శభాష్ అనిపించుకుంటుంది. తొలివిడతలో రూ.లక్షలోపు రుణాలు మాఫీ చేసింది. అయితే కొందరు రైతులకు మాత్రం మాఫీ కాలేదు. అలాంటి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటూ కీలక ప్రకటన చేశారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. వ్యవసాయ అధికారులను కలిస్తే..వారి సమస్యకు పరిష్కారం దొరకుతుందంటూ చెప్పుకొచ్చారు. తెలంగాణలోని కాంగ్రెస్ సర్కార్ జులై 18వ తేదీన రూ. లక్షలోపు పంటరుణాలను మాఫీ చేసిన విషయం తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి రైతుల అకౌంట్లోకి మాఫీ చేసిన సొమ్మును జమ చేశారు. ఆగస్టు 15వ తేదీ లోపు మొత్తం రూ. 2లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించారు. కాగా తొలివిడతలో రూ.లక్షలోపు రుణాలు మాఫీ చేశారు. మొత్తం 11.50లక్షల మంది రైతుల అకౌంట్లోకి దాదాపు రూ. 6వేల కోట్ల నిధులు జమ అయ్యాయి. అయితే కొందరు రైతులు మాత్రం రుణమాఫీ జరలేదని ఆందోళన చెందుతున్నారు. రూ. లక్షలోపే వారి పంట రుణాలు ఉన్నా..వారికి మాత్రం మాఫీ కాలేదు. దీంతో ఆ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుణంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ విషయంపై కీలక అప్‌డేట్ ఇచ్చారు. రూ.లక్షలోపు రుణమాఫీ జరగని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం ఏమాత్రం లేదన్నారు. వారికి కూడా రుణమాఫీ జరిగే విధంగా చూస్తామని చెప్పారు. డబ్బులు అకౌంట్లో జమకాని రైతులు తమ మండల వ్యవసాయాధికారిని కానీ, విస్తరణాధికారిని కానీ కలవాలని సూచించారు. అధికారులకు ఆధార్ కార్డు నెంబర్ ఇస్తే పరిశీలించి సరైన సమాచారం అందిస్తారని చెప్పారు. ఏదైనా సాంకేతిక సమస్య ఉంటే రైతుల వేదికల దగ్గర అధికారులు ఉంటారని మంత్రి సూచించారు. అక్కడే సమస్యను పరిష్కరించుకోవచ్చని వెల్లడించారు. ఆధార్ కార్డులు సరిగ్గా లేనివారి దగ్గర ఇతర ఆధారాలు ఉంటే వాటిని పరిశీలిస్తామని మంత్రి వెల్లడించారు. మొదటి విడతగా రూ. లక్షలోపు రుణమాఫీ కోసం రూ. 11.50లక్షల రైతులకు రూ. 6,098 కోట్లు నిధులు విడుదల చేశామని మంత్రి తెలిపారు. దాదాపు 99శాతం మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఏ ఒక్కరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని..రాష్ట్రంలోని 25లక్షలకుటుంబాలకు చెందిన దాదాపు 44 లక్షల మంది రైతులకు రూ. 2లక్షల వరకు రుణమాఫీని తమ ప్రభుత్వం అమలు చేస్తుందని మంత్రి తెలిపారు. రుణమాఫీకి ముందుగా తెల్లరేషన్ కార్డుల ప్రాతిపదికన కుటుంబాలను గుర్తించినట్లు మంత్రి చెప్పారు. ఈ నెలాఖరుకు రెండో విడత, ఆగస్టు 15వ తేదీ లోపు మూడో విడతలో వందశాతం మంది రైతులకు రూ 2లక్షల రుణాలు మాఫీ చేయనున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు.

## పోలీసులపై జగన్ ఉగ్రరూపం...



అమరావతి : ఏపీలో నేటి నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఆరంభమయ్యాయి. అయిదు రోజుల పాటు కొనసాగనున్నాయి. పూర్తిస్థాయిలో బడ్జెట్ ప్రవేశపెట్టదలచుకోలేదు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలోని తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం. ఇప్పుడు కూడా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ వైపే మొగ్గు చూపింది. మూడు నెలల కాలానికి సంబంధించి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. బడ్జెట్ ప్రతిపాదనలను ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సభకు సమర్పిస్తారు. రాష్ట్రంలో శాంతిభద్రతల అంశంపై చర్చించడానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టుబట్టనుంది.ఇందులో భాగంగా వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఆ పార్టీకి చెందిన ఇతర శాసనసభ, మండలి సభ్యులు.. నల్ల కండువాలను ధరించి ఉభయ సభల్లో ప్రదర్శించడానికి ప్లకార్డులతో అసెంబ్లీకి నేటి ఉదయం బయలు దేరారు.. అలాగే చంద్రబాబు- పవన్ కల్యాణ్ ప్రభుత్వానికి నిరసనగా నినాదాలు చేశారు. దారిలోనే పోలీసులు- వైఎస్ జగన్ సహా మిగిలిన సభ్యులందరినీ అడ్డుకోవడం ఉద్రిక్తతకు దారి తీసింది. అసెంబ్లీ వైపు వెళ్లడానికి ప్రయత్నించిన జగన్‌ను పోలీసులు అడ్డుకున్నారు. ఆ సమయంలో తోపులాట చోటుచేసుకుంది. పోలీసులతో వాగ్యుద్ధం నెలకొంది. జగన్ సహా మిగిలిన వారిని పోలీసులు వెనక్కి నెట్టే ప్రయత్నానికి దిగడం వారిలో ఆగ్రహావేశాలకు కారణమైంది.దీంతో పోలీసుల తీరుపై జగన్ మండిపడ్డారు. తమ చేతుల్లో ఉన్న ప్లకార్డులను లాక్కుని, చించిపడేసే హక్కు, అధికారం ఎవరు ఇచ్చారంటూ నిలదీశారు జగన్. మధుసూదన్ రావ్ గుర్తు పెట్టుకో.. అంటూ తనను అడ్డుకున్న పోలీసు అధికారిని ఉద్దేశించి హెచ్చరించారాయన. ఎల్లకాలం ఇదే మాదిరిగా ఉండదు. ప్రజాస్వామ్యంలో ఉన్నాం మనం. నీ టోపీ మీద ఉన్న సింహాలకు అర్థం ఏమిటో తెలుసా?. అధికారంలో ఉన్నవాళ్లకు సెల్యూట్ కొట్టడం కాదు.. అంటూ జగన్ హితవు పలికారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి పోలీసులు ఉన్నారని గుర్తు చేశారు.

### వైసీపీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్ అరెస్ట్

వైసీపీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్‌ను కుప్పం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును చంపుతామని మీడియా చర్చలో బహిరంగంగా హెచ్చరించిన నేపథ్యంలో గతరాత్రి నాగార్జున యాదవ్ ను అదుపులోకి తీసుకున్నారు.తెలుగు యువత అధికార ప్రతినిధి వరుణ్ ఫిర్యాదుపై ఆయనను పోలీసులు అరెస్ట్ చేశారు. బెంగళూరు నుంచి వస్తుండగా కుప్పం వద్ద నాగార్జునను అదుపులోకి తీసుకుని పోలీస్

## అమృత్‌కాల్‌కు ముఖ్యమైన బడ్జెట్ ఇది



న్యూఢిల్లీ,పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు (బడ్జెట్ సెషన్స్) జరుగుతున్న విషయం. ఈ నేపథ్యంలో సమావేశాలకు ముందు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడారు. ప్రస్తుత బడ్జెట్‌ను అమృత్ కాలానికి (అమృత్ కాల్) చెందిన బడ్జెట్‌గా మోదీ అభివర్ణించారు. 2047 నాటికి వికసిత్ భారత్ పూర్తి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. సవాళ్లను ఎదుర్కొంటూ ముందుకెళున్నామన్నారు. తమ ప్రభుత్వం దేశం కోసం పోరాడుతోందని చెప్పారు. ఐదేళు ప్రగతి కోసం పోరాడాలని, తర్వాత వచ్చే ఎన్నికల గురించి ఆలోచించాలని కూటమి నేతలకు ఈ సందర్భంగా మోదీ వేదిక. అదేవిధంగా గత చేటు అనుభవాలను పక్కనపెట్టి దేశాభివృద్ధి కోసం ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని ప్రతిపక్షాలను మోదీ చేశారు.'పార్టీలకతీతంగా సభ్యులు వ్యవహరించాలి. దేశానికి తాము అంకితం చేసుకోవాలి. గౌరవప్రదమైన ఈ పార్లమెంట్ వేదికను ఎంపీలంతా ఉపయోగించుకోవాలని నేను కోరుతున్నాను. ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారం చేపట్టింది. 60 ఏళ్ల తర్వాత మూడోసా రి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం మాది. దేశానికి దిశానిర్దేశం చేసేలా కేంద్ర బడ్జెట్ ఉంటుంది. ఈ బడ్జెట్ అమృత్‌కాల్‌కు ముఖ్యమైన బడ్జెట్. ఈ బడ్జెట్ మా ప్రభుత్వ లక్ష్యాలను నిర్దేశిస్తుంది. ప్రజలు మాపై నమ్మకం ఉంచి మూడోసారి గెలిపించారు. వారి నమ్మకాన్ని నిలబెడతాం. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా కృషి చేస్తాం. 2047 నాటికి మన కలల వికసిత్ భారత్‌కు ఈ బడ్జెట్ బలమైన పునాది అవుతుంది' అని మోదీ అన్నారు.

## సంపాదకీయం

మంగళవారం 23-07-2024

# మనిషితనం మొలకెత్తాలి!

'మాయమైపోతున్నాడమ్మా మనిషినవాడు/ మచ్చుకైనా లేడు చూడు మానవత్వం వున్నవాడు/...అవసరాలకు మనిషి సృష్టించి రూపాయి/ చుట్టూ తిరుగుతున్నాడమ్మా' అంటాడో కవి. పతనం అంచున ఊగిసలాడుతున్న మానవ సంబంధాల పట్ల కవి ఆవేదన ఇది. మనిషితనం మరచిపోయిన మనిషి ప్రవర్తన పట్ల ఒకింత జుగుప్స కలగక మానదు. ఒక మనిషి మరో మనిషిపై, ఒక జాతి మరో జాతిపై ఆధిపత్యం చెలాయించాలనుకోవడం, దానికోసం ఎంతకైనా తెగించడం మాయమవుతున్న మనిషితనానికి నిదర్శనం. మనిషన్నవాడు– చెయ్యరాని చెడ్డ లేదు, చెయ్యలేని మంచి లేదు. ఆహారంరాణి స్వార్థమూ లేదు, సాధించలేని పరార్థమూ లేదు. దిగరాని నైచ్యమూ లేదు, అందుకోలేని ఉచ్ఛ స్థితి లేదు. చెయ్యలేని నాశమూ లేదు, చెయ్యలేని నిర్మాణమూ లేదు. అందుకే అంటాడు పానుగంటి– 'మనుష్యుడంత మాయకాడు మరియొకడున్నాడా? ముందునకు వాడే నడచును. ఆ కాళ్లతోనే వెనుకకునూ వాడే నడచును' అని. మానవత్వం మంట కలిసిన ప్రతి చోటా... డబ్బు చుట్టే మనిషి జీవితం తిరుగుతుంది. ఆ మనిషిని వెనుకుంది తిప్పే అతీత శక్తి ప్రపంచీకరణ. మనిషి తనను తాను మర్చిపోయి, స్వార్థంలో కూరుకుపోయి, నేను అనే స్వార్థపరతత్వంతో కూడిన వ్యవస్థను సృష్టిస్తుంది ఈ మట్టికాళ్ల మహారాక్షసి ప్రపంచీకరణే.'ఓ రిటైర్డ్ టీచర్...తన పూర్వ విద్యార్థి పెళ్లికి వెళతాడు. ఆడంబరంగా జరుగుతున్న ఆ పెళ్లి ఆవరణలోకి అనుమతి లభించదు. నేను పెళ్లికొడుకు మాస్టార్ని అని చెప్పినా ఎవరూ నమ్మరు. మీరూ... మీ వేషం%౸%.మీరు టీచరేంటి? పొండి పొండి... అంటారు. వెనక్కి వెళ్లిన మాస్టారు...ఈసారి తెల్లని బట్టలు కట్టుకొని, శుభలేఖ పట్టుకొని మళ్లీ వస్తారు. మాస్టార్ని చూసిన పెళ్లికొడుకు...రండి మాస్టారూ...అంటూ ఆహ్వానిస్తాడు. అరే అబ్బారు%౸%ఇదిగో నువ్విచ్చిన శుభలేఖ. మనిషిని మనిషిగా గౌరవించని చోట క్షణం కూడా వుండలేను. వేష భాషలకిచ్చే గౌరవం తోటి మనిషికి ఇవ్వలేనప్పుడు, నువ్వు ఎంత ఎదిగినా దానికి విలువ వుండదు... గుర్తుంచుకో' అని వెళ్ళిపోతారు. ఇలాంటి సంఘటనలు తరచూ వింటూ వుంటాం. 'ఇక్కడొక మనిషుండాలి/ కలల విత్తనాలుండాలి/ ఆనందాల మొలకలుండాలి/ తోటి మానవునికి చేయూతనిచ్చే చేయుండాలి/ బతుకుదారిలో కన్నీళ్లను తుడిచే చూపుడు వేలుండాలి/ ఇక్కడొక మనిషుండాలి/ ఏడీ ఏమయ్యాడు?' అంటూ మనుషులు... మనుషులు కాకుండా పోతున్న వైనాన్ని చెప్తాడో కవి. అయితే, తాజాగా జరిగిన ఈ ఘటనలు మనిషితనాన్ని మరోసారి నగంగా నడివీధిలో నిలబెడతాయి. ధోతీ ధరించారన్న కారణంతో ఓ అన్నదాతకు అవమానం జరిగింది. ఓ తండ్రీ, కుమారులు సినిమా చూసేందుకు బెంగళూరులోని జీటీ మాల్‌లోకి వెళ్తుండగా అక్కడి భద్రతా సిబ్బంది రైతును అడ్డుకున్నారు. ఆ రైతు ధోతీ ధరించడమే కారణమని, ప్యాంట్ ధరించి వస్తే లోపలికి అనుమతిస్తామని సిబ్బంది తెలిపారు. ఇటీవల బెంగళూరులోని రాజాజీనగర్ మెట్రో స్టేషన్‌లోనూ ఇలాంటి సంఘటనే జరిగింది. మురికిగా వున్న బట్టలతో వున్నాడని ఓ రైతు మెట్రో రైలు ఎక్కేందుకు అనుమతి నిరాకరించాడు అక్కడి సెక్యూరిటీ సూపర్‌వైజర్. తోటి ప్రయాణీకులు కొందరు కలుగజేసుకొని, ఆ రైతుకు మద్దతుగా నిరసన తెలిపేదాకా వెళ్లింది.తలకిందుల వుతున్న సమాజ పోకడల్నీ, ధ్వంసమౌతున్న మానవ విలువల్నీ, మానవ సంబంధాల్నీ అంటుకట్టి బతికించుకోవాలి. ఎడారుల్లా, ద్వీపాల్లా మిగిలిపోయే కొద్ది సమయాల్లోంచి, సంక్షుభిత సందర్భాల్లోంచి, సంకుచిత స్వభావాల్లోంచి మనిషి అలికిడి, మానవతా విలువలు మొలకెత్తాలి. 'మనిషే నా కేంద్రం/ మనిషి నా సిద్ధాంతం/ అచ్చం మనిషిలానే జీవిస్తాను/ చివరకు మనిషిలానే మరణిస్తాను' అంటూ మనిషిని, మనిషి పట్ల మనిషికి వుండాల్సిన మానవతా బంధాన్ని కవిత్వీకరిస్తాడు కవి చిత్తలూరి. మనిషిలోని మానవత్వం గడ్డకట్టిందంటే.. జరగరానిదేదో జరిగినట్లు... మనిషి చుట్టూ పద్మవ్యూహం పన్నిన ప్రపంచీకరణే మాట్లాడుతున్నట్లు. అనేకానేక మాస్కులు తొడుక్కున్న సంస్కృతి మధ్య మానవ ముఖం సరికొత్తగా పుట్టుకురావాలి. 'పాపాత్ముడు, పుణ్యాత్ముడు రాల్చే కన్నీళ్లకు తేడా లేదు. ప్రేమపూరిత హృదయం రక్తాశ్రువుల్ని రాలుస్తుంది' అంటాడు కబీరు. 'తనను అవమానించిన వ్యక్తిని ఉద్యోగంలోంచి తీసేయొద్దు...అతనికి ఓ కుటుంబం వుంది' అంటూ మనిషితనాన్ని చాటుకున్న ఆ రైతు హృదయం ప్రతి మనిషిలోనూ మొలకెత్తాలి. మానవ విలువల్ని పాదుకొల్పాలి.

# ఆశలు రేకెత్తిస్తున్న బడ్జెట్...



న్యూఢిల్లీ,లోక్‌సభ ఎన్నికల్లో నిరుద్యోగులు అసంతృప్తితో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసిన ఫలితాలు తగ్గడానికి ప్రధాన కారణాల్లో ఒకటిగా ఎన్‌డిఎ ప్రభుత్వం గుర్తించింది. అందువల్ల ఈసారి బడ్జెట్‌లో ఉద్యోగాల కల్పనపైనే ఎక్కువ దృష్టి కేంద్రీకరించే అవకాశం ఉంది. యువకుల నైపుణ్యాభివృద్ధికి సామాజిక, భద్రత విస్తరణకు భారీగా కేటాయింపులు ఉండబోతున్నాయి. వ్యవసాయంలో ఉత్పత్తి అభివృద్ధికి నూతన గడాల పరిశోధన, అభివృద్ధి కోసం వ్యవసాయ క్షేత్రానికి అన్న సంకల్పం కోసం బడ్జెట్ కేటాయింపులు రెట్టింపు ఉండాలని ఇండియన్ కౌన్సిల్ ఫర్ రీసెర్చి ఇంటర్నేషనల్ ఎకనామిక్స్ రిలేషన్స్ (ఐసిఆర్ఐఆర్) సూచిస్తోంది.ప్రధాని మోడీని ఎన్‌డిఎ ప్రభుత్వం మొదటి సారి 23న ప్రవేశపెట్టనున్న 2024 పూర్తి స్థాయి ఆర్థిక బడ్జెట్‌పై ప్రజలంతా ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. రానున్న ఐదేళ్లలో తన విజన్‌తో పాటు సంస్కరణల ఎజెండాను ఏ విధంగా నిర్వహించాలని యోచిస్తోందో ఈ బడ్జెట్ స్పష్టం చేస్తుంది. సామాన్యులు, మధ్యతరగతి వర్గాల, వేతన జీవులు తమకు బడ్జెట్‌లో ఏయే ప్రయోజనాలు కల్పిస్తారో వారు కోరుకుంటున్నారు. ఉద్యోగులైతే ఆదాయం పెంచే మార్గాలు, పొదుపును మిగిల్చే ప్రకటనలను ఆశిస్తున్నారు.ఎనిమిదో వేతన సంఘం ఏర్పాటు, కేంద్ర ఉద్యోగుల జీతం, అలవెన్సులు, పెన్షన్‌తో సహా అనేక ప్రయోజనాలను సవరించాలని ఉద్యోగులు కోరుతున్నారు.పాతపెన్షన్ ప్రక్రియను ప్రారంభించాలని, 18 నెలల డియర్‌నెస్ (డిఇ)ని విడుదల చేయడానికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఎనిమిదో వేతన కమీషన్‌ను అమలు చేస్తే కోటి మంది కేంద్ర ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుతుంది.దేశంలో కుటుంబాల ఆదాయంతోపాటు పొదుపు కూడా బాగా తగ్గిపోయింది. ఒక నివేదిక ప్రకారం కుటుంబ పొదుపు రూ. 14.6 లక్షల కోట్ల నుంచి మూడేళ్లలో 2022 23 నాటికి రూ. 9 లక్షల కోట్లకు తగ్గాయి. ఇక 202425 ఆర్థిక సంవత్సరపు వార్షిక ఆదాయాలతోపాటు పొదుపు మరింత 25% తగ్గింపు సూచికలు. ఈసారి మధ్యతరగతి పొదుపు పెరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ఈ నేపథ్యంలో ఈసారి కేంద్ర ప్రభుత్వం మధ్య బడ్జెట్‌లో ఊరట తరగతి ఉన్నట్లు కనిపిస్తోంది.రూ. 15 లక్షలకు పైగా ఆదాయం సంపాదిస్తున్న వారికి ఊరట లభించవచ్చు. ప్రస్తుతం రూ. 15 లక్షల లోపు ఆదాయం ఉన్న వారికి 5 నుంచి 20 శాతం మధ్య పన్ను పడుతుండగా, రూ.15లక్షలు పైబడిన వారికి గరిష్ఠంగా 30% పన్ను పడుతోంది. అలాగే రూ. 10 లక్షల వార్షికాదాయం పైనా పన్ను రేట్లు తగ్గించే యోచన ఆఫర్లు. అయితే వేతనాలు అందుకునే వారు (శాలరీడ్ క్లాస్) మాత్రం కొత్త పన్నువిధానంలో పన్ను రేట్లు తక్కువగా కొనసాగుతున్న పాతపన్ను విధానంలో ఉన్నన్ని మినహాయింపులు లేవనీ, అందువల్ల కొత్త పన్ను విధానంలో ప్రస్తుత నిబంధనలను కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు.ఈసారిపు పన్ను రేటు తగ్గించాలన్న డిమాండ్ పన్ను చెల్లింపుదారుల నుండి కాకుండా పారిశ్రామిక వర్గాల నుంచి వచ్చింది. బడ్జెట్ ప్రధాన సంకల్పం 'వికసిత్ భారత్'. ఇది ముఖ్యంగా నాలుగు మూలస్తంభాలపై దృష్టి కేంద్రీకరించింది. అవి నిరుపేద (గరీబ్), మహిళా సంక్షేమం (మహిళాయెన్), యూత్ (యువ), అన్నదాత (రైతు) ఈ నాలుగు లక్షలను ప్రభుత్వం ఎలా పరిష్కరిస్తుందని ఆలోచిస్తున్నారు. ఇక ప్రతి కుటుంబంలోనూ భారీగా ఖర్చు పెట్టవలసిన పద్దు ఉన్నత విద్య. ఇదో పెద్ద హాట్ టాపిక్ అయింది. చదువులు అందరికీ అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటారా? లేదా నాణ్యమైన చదువుకు ప్రస్తుత ఖర్చు తప్పనిసరి అని సరిపెడతారా? అన్నది చర్చనీయాంశమవుతోంది.ఆర్థిక పరిస్థితుల కారణంగా చాలా మంది ప్రాథమిక విద్యను కూడా పూర్తి చేయలేకపోతున్నారు. ఎలక్ట్రిక్ వాహనాలపై పన్నురాయితీల గురించి చాలా మంది ఎదురు చూస్తున్నారు. ఈ రాయితీల వల్ల గ్రీన్ టెక్నాలజీని చాలా మంది వినియోగించే అవకాశం కలుగుతుంది. ఇక ఆరోగ్య భద్రతలో వైద్య సేవలు నాణ్యంగా అందరికీ అందుబాటులో ఉండేలా బడ్జెట్‌లో ఏ మేరకు కేటాయింపులు ప్రతిపాదిస్తారో వేచి చూస్తున్నారు. కనీస ప్రాథమిక సౌకర్యాల కల్పన, ద్రవ్యోల్బణం, అధిక ధరల నియంత్రణ, నిరుద్యోగ సమస్య పరిష్కారం, ఉపాధి కల్పన, యువతకు ఉద్యోగ అవకాశాలు ఇవన్నీ ప్రధాన అంశాలుగా సామాన్య ప్రజానీకం. సామాజిక రంగానికి సంబంధించి గ్రామీణ రంగ పథకాలపై వ్యయాన్ని పెంచే అవకాశం ఉంది. గృహాలకు రాయితీలు రూ. 23,000 కోట్ల వరకు పెరుగుతాయని. గ్రామీణ ప్రాంతాలు, ఉపాధి కోసం కేటాయింపులు భారీగా ఉంటాయని అనుకుంటున్నారు. ముఖ్యంగా ప్రజారోగ్యం, బీమా కార్యక్రమాలకు రూ. 12,100 కోట్లు ఖర్చు చేస్తారని చెబుతున్నారు. మహిళల ఆర్థిక సాధికారత కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తారని ఆశిస్తున్నారు. ఈసారి ఆత్మనిర్భర్‌లో భాగంగా దేశీయ తయారీని పెంపొందించడానికి ఉత్పత్తి లింక్ ఇన్‌సెంటివ్ (పిఎల్ఐ) పునఃపరిశీలించే అవకాశం ఏర్పడింది. ఎలక్ట్రానిక్ భాగాల సంబంధిత పరికరాల తయారీ, కూర్పుకు సంబంధించి లింక్ ప్రొడక్షన్ ఇన్‌సెంటివ్ (ఉత్పత్తి అనుసంధాన రాయితీ) కింద రూ. 35,000 కోట్లు కేటాయించడానికి కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సిద్ధమైంది.స్థానికంగా ఫోన్ల ఉత్పత్తి కంపెనీలకు ప్రొడక్షన్ లింక్ ఇన్‌సెంటివ్ (పిఎల్ఐ) పథకం ద్వారా ప్రత్యేక రాయితీలు అందిస్తారు. దేశంలో మొబైల్ ఫోన్ల తయారీని ప్రోత్సహించే ప్రయత్నంలో గత ఏడాది ప్రభుత్వం కెమెరా లెన్స్ వంటి కీలక భాగాలపై దిగుమతి పన్నులు తగ్గించబడ్డాయి. లిథియం అయాన్ బ్యాటరీలపై అదనంగా తగ్గించిన పన్ను రేట్లను పొడిగించింది. లిథియం అయాన్ బ్యాటరీలు స్మార్ట్‌ఫోన్, ఈవీ వాహనాలకు చాలా కీలకం. ఈ నేపథ్యంలో మొబైల్ రంగం ఎలాంటి తగ్గింపులకు వెసులుబాటు కల్పిస్తుందో చూడాలి. ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ వంటి 14 కీలక రంగాలకు పిఎల్ఐ స్కీమ్‌ను రూపొందించిన ప్రభుత్వం ఇప్పుడు రంగాలకు ఈ విస్తరింప చేయాలని చూస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో నిరుద్యోగులు అసంతృప్తితో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసిన ఫలితాలు తగ్గడానికి ప్రధాన కారణాల్లో ఒకటిగా ఎన్‌డిఎ ప్రభుత్వం గుర్తించింది. అందువల్ల ఈసారి బడ్జెట్‌లో ఉద్యోగాల కల్పనపైనే ఎక్కువగా దృష్టి కేంద్రీకరించే అవకాశం ఉంది.యువకుల నైపుణ్యాభివృద్ధికి సామాజిక, భద్రత విస్తరణకు భారీగా కేటాయింపులు ఉండబోతున్నాయి.వ్యవసాయంలో ఉత్పత్తి అభివృద్ధికి నూతన గడాల పరిశోధన, అభివృద్ధి కోసం వ్యవసాయ క్షేత్రానికి అన్న సంకల్పం కోసం బడ్జెట్ కేటాయింపులు రెట్టింపు ఉండాలని ఇండియన్ కౌన్సిల్ ఫర్ రీసెర్చి ఇంటర్నేషనల్ ఎకనామిక్స్ రిలేషన్స్ (ఐసిఆర్ఐఆర్) సూచిస్తోంది. ఈ మేరకు అగ్రికల్చర్ రీసెర్చి అండ్ డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండీచర్ (ఎఆర్‌డిఐ)కి ప్రస్తుత కేటాయింపు రూ. 9941 కోట్ల నుంచి దాదాపు రెట్టింపు బడ్జెట్‌లో కేటాయించాలని కోరుతున్నారు.వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమలకు, గ్రీన్ ఎనర్జీలో భాగంగా శిలాజ ఇంధనేతర వాహనాలు, గృహాలకు సౌర విద్యుత్, మెట్రో రైళ్లు, బుల్లెట్ రైళ్లకు ఎక్కువ అవకాశం ఉందని రాష్ట్రపతి లోక్‌సభ సమావేశాల ప్రారంభ ఉపన్యాసంలో పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా బడ్జెట్‌లో తగినంతగా కేటాయింపులు చేయవలసిన అవసరం ఉంది. ఇటీవల పారిశ్రామిక, వాణిజ్య వర్గాల ప్రతినిధులు కేంద్ర ఆర్థిక మంత్రి సీతారామన్‌తో భేటీ అయినప్పుడు బడ్జెట్ ప్రతిపాదనలపై అనేక అంశాలు ప్రస్తావించారు. తక్కువ ఆదాయం ఉన్నవారికి పన్ను మినహాయించాలని, ఉద్యోగాల కల్పనకు ప్రోత్సాహక పథకాలను మెరుగుపర్చాలని, ఆహార ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాలని, మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

# గౌరవనీయులైన సీఎం గారికి..



హైదరాబాద్,అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే సమగ్ర కులగణన జరిపి, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న కామారెడ్డి డిక్లరేషన్ హామీ ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. దీనిపై గత రెండు నెలలుగా బీసీ జనసభ, బీసీ కులాలు, బీసీ సంఘాలు పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మీ ప్రభుత్వం స్పందించడం లేదు. మొక్కుబడిగా శాసనసభలో తీర్మానం ప్రవేశపెట్టి, చేతులు దులుపుకొన్నారే తప్ప ప్రణాళికాబద్ధంగా ఒక కార్యాచరణకు పూనుకోలేదు. పైగా ఈ అంశాన్ని ఇప్పుడు లీగల్ ఇష్యూలోకి నెట్టివేయాలని చూస్తున్నారు. కొం తమంది ప్రైవేట్ వ్యక్తులతో కేసులు వేయించి, ఆలస్యమైతే రాజ్యాంగ సంక్షోభం వస్తుందని చెప్పించి, ఎన్నికలు వెంటనే నిర్వహించాలంటూ కోర్టు ఆదేశాలు వచ్చేలా కుట్రలు చేస్తున్నారు. నోటితో మాట్లాడి, నొసటితో వెక్కిరించినట్టుగా మీ వ్యవహారశైలి ఉంది. మీ వైఖరి వల్ల బీసీల రాజకీయ అవకాశాలకు తీవ్ర విఘాతం కలిగే ప్రమాదం ఉన్నది. ఇటీవల మీరు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై అధికారులతో సమీక్ష జరిపారు. ఎన్నికలకు ఏర్పాట్లు చేసుకోవాలని, వీలైతే కులగణన సాధ్యాసాధ్యాలను పరిశీలించి, మాజీ మంత్రి జానారెడ్డి సలహాలు తీసుకోవాలని సెలవిచ్చారని వార్తలు వచ్చాయి. ఇక్కడే తమరి చిత్తశుద్ధిని శంకించాల్సి వస్తున్నది. ఎందుకంటే, గతంలో పంచాయతీరాజ్ మంత్రిగా పనిచేసిన జానారెడ్డి స్థానిక సంస్థల్లో బీసీలకు ఉన్న 33 శాతం రిజర్వేషన్లు 22 శాతానికి పడిపోవడానికి ప్రధాన కారకుడనే ఆరోపణలున్నాయి.2004–2014 వరకు ఉమ్మడి ఏపీలో కొందరు బీసీ వ్యతిరేకులు స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు 33 శాతం ఉండటం వల్ల రిజర్వేషన్లు 50 శాతం పరిమితి దాటుతుందని, అది రాజ్యాంగ వ్యతిరేకమని హైకోర్టుకు వెళ్లారు. అదృష్టవశాత్తూ జస్టిస్ రోహిణి బీసీలకు అనుకూలంగా తీర్పు ఇచ్చారు. కానీ, అదే బీసీ వ్యతిరేకులు జస్టిస్ రోహిణి తీర్పును సవాలు చేస్తూ హైకోర్టు ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. దీంతో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ వల్ల స్థానిక సంస్థలలో 50 శాతం రిజర్వేషన్ల పరిమితి దాటుతున్నదని, దాన్ని 50 శాతం పరిమితికి లోబడేటట్టు తగ్గించుకోవాలని హైకోర్టు ట్రిబ్యునల్ తీర్పునిచ్చింది. దీనికి ప్రధాన కారణం నాటి ప్రభుత్వం, ముఖ్యంగా అప్పటి పంచాయతీరాజ్ శాఖ మంత్రి జానారెడ్డిలే. ఆయన సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరపున సవాలు చేయకపోవడంతోనే అప్పుడు అన్యాయం జరిగింది. చివరకు 2018లో హైకోర్టు ట్రిబ్యునల్ తీర్పును సమర్థిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. తద్వారా నేడు బీసీల రిజర్వేషన్లు 22 శాతానికి తగ్గే పరిస్థితి వచ్చింది. తమరు కులగణన, స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు పెంచే సాధ్యాసాధ్యాలపై ఇప్పుడు జానారెడ్డి సలహాలు తీసుకోవాలని అధికారులకు సూచించడం మాకు ఆశ్చర్యం కలిగిస్తున్నది. ఓటర్ జాబితా ఆధారంగా కులగణన చేద్దామని మీరు చెప్తున్నారు. కానీ, ఓటర్ జాబితాలో ఎక్కడా కుల ప్రస్తావన ఉండదు. కుల అస్తిత్వ ప్రస్తావన లేని ఓటర్ జాబితా ఆధారంగా కులగణన ఎలా చేస్తారు. అశాస్త్రీయంగా కులగణ న చేసి, న్యాయపరమైన చిక్కుల్లోకి నెట్టి, బీసీలకు రిజర్వేషన్లను అడ్డుకోవాలనే కుట్ర మీ చర్యల్లో స్పష్టంగా కనిపిస్తున్నది.కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కులగణన చేసిన విషయం మీకు తెలిసిందే. గతేడాది బీహార్‌లోనూ సమగ్ర కులగణన నిర్వహించడమే కాకుండా ఈడబ్ల్యూఎస్ కలుపుకొని రిజర్వేషన్లను 75 శాతానికి పెంచి, విద్య, ఉద్యోగ రంగాల్లో బీసీలు, ఎంబీసీలకు పెద్దఎత్తున అవకాశాలు కల్పించారు. కాబట్టి, సమగ్ర కులగణన చేయకుండా ఉండేందుకు తమరు దారులు వెతకడం మానేసి, తక్షణమే దాని కోసం విధివిధానాలను రూపొందించాలి. వాటికోసం ఒక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలి. న్యాయపరమైన చిక్కులు రాకుండా బీహార్, కర్ణాటక లాంటి రాష్ట్రాలను ఆదర్శంగా తీసుకోవాలి. అందుకోసం సామాజిక వర్గాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగిన, సామాజిక శాస్త్రవేత్తలు, న్యాయకోవిదులైన ఓయూ రిటైర్డ్ ప్రొఫెసర్ ఎస్.సింహాద్రి, మాజీ న్యాయమూర్తులు జస్టిస్ చంద్రకుమార్, జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు సలహాలు తీసుకోవాలి.సమగ్ర కులగణన హామీ కాంగ్రెస్ పార్టీ జాతీయ మ్యానిఫెస్టోలో ఉన్నది. సమగ్ర కులగణన చేసి, ఓబీసీ జనాభా లెక్కలు తీస్తామని, తద్వారా అన్నిరంగాల్లో ఎవరి వాటా ఎంతో తెలుస్తామని రాహుల్‌గాంధీ దేశమంతా కలియది రిగి ప్రచారం చేశారు. మీరు మాత్రం కులగణనపై మీనమేషాలు లెక్కిస్తున్నారు. కులగణన బీసీ సమాజానికి జీవన్మరణ సమస్య. పదే పదే మీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు పదవులు ఇస్తూ.. బీసీ సమాజాన్ని అవమానిస్తున్నది మీరు కాదా? గత అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు 65 సీట్లు ఇవ్వాల్సి ఉన్నది. కాంగ్రెస్ ఉదయ్‌పూర్ డిక్లరేషన్ ప్రకారం 34 సీట్లు ఇవ్వాల్సి ఉండగా, 20 సీట్లు మాత్రమే ఇచ్చారు. ఇక మీరు అధికారం లోకి వచ్చినప్పటి నుంచి మీరు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ పదవులు, నామినేటెడ్

# కారకులు ఎవరు..?

అమరావతి,పల్నాడులో ఓ హత్య జరిగింది. మాములు హత్య అనేకంటే దారుణహత్య అనే చెప్పాలి. నడిరోడ్డుపై రషీద్ అనే వ్యక్తి జిలానీ చేతిలో అత్యంత దారుణంగా హత్యకు గురయ్యాడు. చంపిన విధానంతోనే ఈ హత్య ఏపీలో ఓ సంచలనంగా మారింది. అయితే ఇప్పుడు ఈ హత్యలోకి రాజకీయం చేరింది. అదిప్పుడు మరింత ప్రకంపనలు రేపుతోంది. అదే జగన్ వినుకొండ పర్యటనకు కారణమైంది. అదే ఇప్పుడు వైసీపీ, టీడీపీల మధ్య డైలాగ్ వార్‌కు ఆజ్యం పోసింది. వినుకొండలో వైసీపీ కార్యకర్త రషీద్ హత్యకు గురైనప్పుడు జగన్ బెంగళూరులో ఉన్నారు.కానీ ఈ విషయం తెలుసుకోగానే ఆయన వెంటనే తాడేపల్లికి వచ్చారు. అటు నుంచి వినుకొండకు బయల్దేరారు. అయితే ఇక్కడి వరకు అంతా బాగానే ఉందికానీ.. ఉదయమంటూ వినుకొండకు బయల్దేరిన జగన్.. సాయంత్రం వరకు కూడా అక్కడికి చేరుకోలేదు. ఇదే ఇప్పుడు అటు వైసీపీ.. ఇటు టీడీపీ మధ్య మాటల మంటలకు కారణమైంది.వినుకొండకు వెళ్లిన జగన్.. రషీద్ కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అంతేకాదు.. ఈ సందర్భంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. రషీద్ ఒక్కడే కాదు ఎన్నో హత్యలు, దౌర్జన్యాలు జరిగాయని ఆరోపించారు. అంతేకాదు ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు జగన్. బుధవారం ఢిల్లీలో ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి ధర్నా చేసేందుకు పిలుపునిచ్చారు జగన్. నిజానికి జగన్ తాడేపల్లి నుంచి వినుకొండకు చేసిన జర్నీ సమయంలో రెండుసార్లు హైదరాబాద్‌కు వచ్చి తిరిగి వెళ్లవచ్చు. ఆయన అంత టైమ్ తీసుకున్నారు. అయితే దీనికి వైసీపీ అనేక కారణాలు చెబుతోంది.వైసీపీ చెప్పిన కారణాలను ఓ సారి చూద్దాం. మొదటిది జగన్‌కు కేటాయించిన వాహనం పదే పదే మొరాయిస్తోంది. రిపేర్‌లో ఉన్న బుల్లెట్ ప్రూఫ్ వాహనం ఇచ్చారు అందుకే ఆ కారును వదిలేసి సొంత కారులో ప్రయాణించారు. జగన్‌కు ప్రభుత్వం భద్రతను తగ్గించింది. రోడ్డు మార్గంలో పదే పదే పోలీసులు అడ్డుకున్నారు. ఆంక్షలు విధిస్తున్నారు. కావాలనే ఆలస్యం చేస్తున్నారు. జగన్ వెంట వెళ్లిన నేతల కార్లను అనుమతించడం లేదు. 15 సార్లు జగన్ కాన్వాయ్‌ను అడ్డుకున్నారు. జగన్ వస్తున్న మార్గంలో చాలా మంది అభిమానుల కోసం ఆపుతున్నారు.ఇది వైసీపీ వర్షన్.. అయితే ఈ ఆరోపణలపై ప్రభుత్వం వెంటనే స్పందించింది. జగన్‌కు ఎలాంటి భద్రతను తగ్గించలేదు. కండిషన్‌లో ఉన్న వెహికల్‌నే కేటాయించామని.. అది ఇప్పటికి కూడా కాన్వాయ్‌లోనే వెళుతుందన్నారు. జగన్ వెంట వెళుతున్న వాహనాలను కూడా తాము ఎక్కడ అడ్డుకోలేదన్నారు. ఇక అధికార టీడీపీ మాత్రం చాలా స్ట్రాంగ్‌గా రియాక్టైంది. ఏపీలో జగన్ శవరాజకీయాలు ప్రారంభించారంటూ మండిపడింది.జగన్ తమ పార్టీ కార్యకర్త చనిపోతే పరామర్శించడం తప్పు కాదు కానీ.. ఇలా వేల మందిని వెంటేసుకొని రావడం శాంతి భద్రతలను దెబ్బతీయడమే అన్నారు. అసలు జగన్‌కు రషీద్ కుటుంబంపై ఎలాంటి ప్రేమ, అభిమానం లేదని కావాలనే ఈ ఇష్యూను పెద్దదిగా చేయాలని చూస్తున్నారంటూ మండిపడింది. అందుకే ఓదార్పు యాత్ర పేరుతో శవరాజకీయాలు చేయడానికి బయలుదేరారంటూ మండిపడింది..అంతేకాదు చంద్రబాబు, లోకేష్‌ను గతంలో పోలీసులతో ఎలా అడ్డుకున్నారో మర్చిపోయారా అంటూ రివర్స్ అటాక్ కూడా చేస్తోంది టీడీపీ.మొత్తానికి జగన్ పరామర్శ ఇప్పుడు ఏపీలో రాజకీయంగా రచ్చరేపుతోంది. ఒకరు కరెక్ట్ అని.. మరొకరు తప్పంటూ వాదోపవాదాలు చేసుకుంటున్నారు. అయితే ఇక్కడ చంపిన వ్యక్తి.. చనిపోయిన వ్యక్తి.. ఇద్దరూ కూడా గతంలో ఒకే పార్టీలో అంటే వైసీపీలో ఉన్నవారే.. ఇది మాత్రం నిజం.. ఇదెంత నిజమో.. ప్రస్తుతం చంపిన వ్యక్తి టీడీపీలో ఉన్నాడనేది కూడా అంతే నిజం. కానీ ఈ మర్డర్‌కు పార్టీలు ఎంత వరకు కారణం కాదు. వారిద్దరి మధ్య ఉన్న పరస్పర వివాదాల కారణంగానే ఈ హత్య జరిగింది అనేది పోలీసుల చెబుతున్నారు.. కానీ నిజానిజాలు ఎవరికి కావాలి. కావాల్సింది రాజకీయం.. ఇప్పుడు ఏపీలో నేతలు చేస్తోంది అదే.. ఈ విషయంతో అయినా జనాల్లోకి రావాలనేది జగన్ ఆలోచనా.. అలా రావడాన్ని ఎలాగైనా అడ్డుకోవాలనేది అధికార పార్టీ ఎత్తుగడ.. మొత్తానికైతే ఈ రాజకీయం ఈరోజుతో ముగియదు.. అదైతే వాస్తవం.

# వినిపిస్తుందా?

హైదరాబాద్,వరుస ఎన్నికలలో ఓటమి, వలస బాట పట్టిన నేతలతో బీఆర్ఎస్ నేత కుదులైన తరుణంలో ఈ నెల 24 నుంచి అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారా అని అంతా ఎదురుచూస్తున్నారు. కేంద్రంలో 14న బడ్జెట్ ప్రవేశపెడుతున్న నేపథ్యంలో 25న రాష్ట్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టేందుకు రేవంత్ సర్కార్ సమాయాత్తమవుతోంది. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో తెలంగాణకు కేటాయించే నిధులను బట్టి రాష్ట్ర బడ్జెట్ ను రూపొందించుకోవాలని రాష్ట్ర ఆర్థిక శాఖ భావిస్తోంది. అయితే బడ్జెట్ సమావేశాలలో ఆరు గ్యారెంటీలు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, నిరుద్యోగుల జాబ్ క్యాలెండర్ తదితర అంశాలు చర్చకు వచ్చే ఛాన్స్ ఉంది.

### పట్టుబడుతున్న శ్రేణులు

ఎలాగైనా ఈ సారి అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరు కావాలని కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పట్టుబడుతున్నారు. తమ నేత అధికార పక్షాన్ని తన మాటల వాగ్దాటితో ఎలా ఎదుర్కుంటారో అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మొన్నటి అసెంబ్లీ ఓటమి తర్వాత ప్రతిపక్ష నేతగా తన స్థానంలో ఏనాడూ కూర్చోలేదు కేసీఆర్. కేవలం ప్రమాణ స్వీకారం చేసి వెళ్లిపోయారు. మొదటి సమావేశాలకు అనారోగ్యం రీత్యా రాలేకపోయిన కేసీఆర్ కనీసం రెండవ సారి అయినా హాజరవుతారని అంతా భావించారు. అప్పుడు కూడా వారి ఆశ తీరలేదు.

### కేసీఆర్ రావాలని సూచన

పార్టీ ఇప్పుడున్న క్లిష్ట పరిస్థితిలో కేసీఆర్ అసెంబ్లీకి హాజరవుతేనే మంచిదని భావిస్తున్నారు. ఏడు నెలల కాంగ్రెస్ పాలనలో వైఫల్యాలను ఎత్తి చూపేందుకు అవకాశం ఉంటుందని..అసెంబ్లీ సమావేశాలలో కేసీఆర్ తన వాగ్దాటితో అధికార పక్ష నేతలను ధీటుగా ఎదుర్కోగలరని బీఆర్ఎస్ శ్రేణులు భావిస్తున్నాయి. కేసీఆర్ కూడా ఇకపై తాను అజ్ఞాతంలో ఉంటే పార్టీకి తీరని నష్టం వస్తుందని భావిస్తున్నారు. అందుకే ఈ సారి ఎలాగైనా అసెంబ్లీలో కాలు మోపి వాడిగా వేడిగా అధికార పక్షాన్ని ఎదుర్కోవాలని చూస్తున్నారు.

### అధికార పక్షాన్ని ధీటుగా ఎదుర్కోవాలని..

రాష్ట్రంలో అసంతృప్తితో ఉన్న నిరుద్యోగుల తరపున, రైతు భరోసా పేరిట వారి తరపున, ఆరు హామీల అమలు తీరుపైనా రేవంత్ సర్కార్ పై తనదైన శైలిలో కేసీఆర్ విరుచుకుపడాలని సూచిస్తున్నారు. మరో పక్క రేవంత్ అసెంబ్లీ సమావేశాలలోకా బీఆర్ఎస్ ఖాళీ అవబోతోందని ఛాలెంజ్ చేశారు. ఇప్పుడు కనీసం ఉన్న ఎమ్మెల్యేలోనైనా కాపాడుకోవాలని..అందుకు కేసీఆర్ రంగంలోకి దిగి అసెంబ్లీ సమావేశాలను ప్రతిపక్ష నేతగా విజయవంతం చేయాలని అంతా కోరుతున్నారు. ఇప్పటికే 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. మరో 16 మంది చేరితే బీఆర్ఎస్ ప్రతిపక్ష హోదా కోల్పోతుంది.

### విలీనం దిశగా..

పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసి న్యాయపరంగా వారిని ఎదుర్కోవాలని బీఆర్ఎస్ చూస్తోంది. పార్టీలో మొత్తం ఎమ్మెల్యేలను చేర్చుకుని విలీనం చేసుకుంటే వారిపై అనర్హత వేటు పడకుండా చూడవచ్చు. అందుకే కాంగ్రెస్ సర్కార్ బీఆర్ఎస్ విలీనం కావడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసింది.

# జిల్లాలు అతలాకుతలం...

అమరావతి : అల్పపీడనం ప్రభావం జిల్లాతో ఉత్తరాంధ్ర, కోస్తాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఎక్కడికక్కడ వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఫలితంగా అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఉదయం నుంచి రాత్రి వరకు ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో జనజీవనం పూర్తిగా స్తంభించింది. జిల్లాలో కూడా వర్షాలు కురుస్తుండడంతో గోదావరి నదికి కూడా వరద ఉధృతి గంట గంటకూ పెరుగుతోంది. బంగాళాఖాతంలో ఒడిశా, ఉత్తరాంధ్ర మీదుగా కొనసాగుతున్న అల్పపీడనం వాయుగుండంగా బలపడిరది. వాయవ్య దిశగా పయనించి, పూరీ సమీపంలో శనివారం తెల్లవారు జామున తీరం దాటే అవకాశం ఉంది. ఆ తర్వాత క్రమంగా బలహీనపడనుంది. దీని ప్రభావంతో శనివారం కూడా శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, కాకినాడ, కోనసీమ, తూర్పు, పశ్చిమ, ఎన్టీఆర్ గోదావరి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. శాఖ వెల్లడిరచింది. అలాగే గుంటూరు, బాపట్ల, పల్నాడు, నెల్లూరు, కర్నూలు అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్సార్, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. మరోవైపు వాయుగుండంగా బలపడిన అల్పపీడనం రేపు ఒడిశా తీరాన్ని తాకే అవకాశం ఉందని వాతావరణ శాఖ చూపుతుంది. దీంతో ఏపీలో మరో మూడు రోజులపాటు వర్షాలు పడనున్నాయని. ఈ మేరకు కోస్తా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, ఏలూరు, కృష్ణ, గుంటూరు, బాపట్ల, నంద్యాల జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు... కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తీరం వెంబడి అత్యధికంగా గంటకు 65 కిమీ వేగంతో గాలులు వీస్తుండటంతో వేటకు వెళ్లరాదని మత్స్యకారులకు హెచ్చరికలు జారీ చేసింది. ఈ అవసరమైన అత్యవసర చర్యల కోసం 3 ఎస్డీఆర్ఎఫ్, 2 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. లోతట్టు ప్రాంతాల వరద ప్రవహిస్తున్న వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయొద్దని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని. విశాఖ సమీపంలోని జ్ఞానాపురం పాతవంతెన వద్ద వరద నీరు నిలిచిపోయింది. ఏకధాటిగా వర్షాలు కురుస్తున్నందున విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో పాఠశాలలకు సెలవు ప్రకటించారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. వేలేరుపాడు మండలంలో ఆకాశానికి రంధ్రం పడిరద అన్నట్లుగా కురిసిన వర్షం కారణంగా వాగులు, వంకలు, కాలువలు పొంగిపొర్లి వరద ఉధృతి ప్రజలను హడలెత్తిస్తోంది. వారి లోతు వాగు, ఎద్దు వాగు, పెద్ద వాగు తదితర వాగులు ఒక్కసారిగా ఉధృతంగా ప్రవహిస్తూ స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. అంతకంతకూ పెరుగుతున్న వరదతో, ఎడతెరిపిలేని కురుస్తున్న వర్షం కారణంగా పల్లపు ప్రాంతాలు మొత్తం జలమయమయ్యాయి. వాగులు పరీవాహక ప్రాంతాలను ఎక్కడికక్కడే నీట మునిగి వరద ఉధృతికి అనేక చోట్ల గండ్లు పడ్డాయి. ఈ ప్రధాన ప్రముఖులు సైతం కొట్టుకుపోవడంతో ప్రపంచంతో బాహ్య మండలానికి సంబంధాలు తెగిపోయాయి. వరద మధ్యలో, పల్లపు ప్రాంతాలను చిక్కుకున్న ప్రజలను అధికారులు మెరక ప్రాంతాలకు తరలిస్తున్నారు. తెలంగాణ పరిధిలోని పెద్ద వాగు ప్రాజెక్టు విలీన మండలాలకు భారీ నష్టాన్ని మిగిల్చింది.ఎగువ ప్రాంతం నుంచి వచ్చిన వరదకు దిగువ ప్రాంతంలో ఉన్న గ్రామాల్లోని పంట పొలాలు నామరూపాలు లేకుండా దెబ్బతిన్నాయి. కమ్మరిగూడెం, మేడేపల్లి, కోయమాదారం, అల్లూరి నగర్, రాళ్లపూడి, వసంతవాడ, మద్దిగట్ల, పాతపూచిరాల తదితర గ్రామాలకు పెద్ద వాగు ప్రాజెక్టుల వల్ల భారీ నష్టం వాటిల్లింది. పంట భూముల్లో ఇసుక మేటలు వేశాయి. పశువులు, మేకలు కూడా వరదలకు కొట్టుకుపోయాయి. 25 సంవత్సరాల క్రితం అదే ప్రాజెక్టు తెగిందని, మళ్లీ ఇప్పుడు అదే పరిస్థితి నెలకొని తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని స్థానికులు వాపోతున్నారు.

# జగ్గారెడ్డికి పనిలేనట్టుందే..

హైదరాబాద్,కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డికి పనిలేదా? ఏంటి? ఇదీ.. ఇప్పుడు పార్టీ నాయకుల మాట. దీనికి కారణం.. ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉన్న మెగాస్టార్ చిరంజీవి ఆయన రాజకీయాల్లోకి లాగేశారు. ఆయనపై విమర్శలు కూడా గుప్పించారు. ఆశ్చర్యం కాదు. నిజమే. నిజానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో రాజకీయాలకు తాను దూరంగా ఉన్నానని చిరు చాలా రోజుల కిందటే చెప్పారు. తనను రాజకీయాల్లోకి పిలవద్దని కూడా చెప్పారు. తన సొంత తమ్ముడు పవన్ కల్యాణ్ కోసం కూడా ఆయన రోడ్డెక్కలేదు. ఎన్నికలలో ప్రచారం చేయలేదు. కేవలం సెల్ఫీ వీడియోతో సరిపుచ్చారు.అంటే.. దీనిని బట్టి.. చిరు రాజకీయాలకు దూరంగా ఉన్నట్టేకదా! అయిన'ప్ప'టికీ.. జగ్గారెడ్డి పనిగట్టుకుని.. సందర్భమే లేకుండా చిరును రాజకీయంగా ఇరుకున పెట్టేలా కామెంట్లుకుమ్మరించారు. దీంతో అందరూ ఆశ్చర్యపోయారు. ఇంతకీ విషయం ఏంటంటే.. చిరంజీవి రైతులకు మద్దతివ్వడం లేదని.. ఢిల్లీలో రైతులు ఉద్యమాలు చేస్తుంటే.. కనీసం వారిని పట్టుకోవడం లేదని జగ్గారెడ్డి అన్నారు."రైతులకు జరుగుతున్న నష్టాలు, వారి కష్టాలపై చిరంజీవి ఎన్నో సినిమాల్లో నటించారు. మరి ఆయన ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నాడు. ఢిల్లీలో రైతులు తమ సమస్యలపై ధర్నాలు చేస్తుంటే.. చిరంజీవి ఎందుకు మద్దతివ్వడం లేదు. ఎందుకు ప్రశ్నించడం లేదు. సినిమాలతో కోట్లు సంపాదిస్తున్న చిరంజీవి.. రైతు సమస్యలను ఎందుకు పట్టించుకోవడం లేదు. రైతుల సానుభూతిపై సినిమాలు తీసి.. డబ్బు తీసుకున్నారు. కానీ, ప్రధాని మోడీకి మద్దతు ఇస్తున్నారు. ప్రధాని మోదీకి, పవన్‌కు మాత్రమే చిరంజీవి మద్దతిస్తున్నారు. ఎందుకిలా చేస్తున్నారు. రైతులకు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీకి మద్ద తు ఇవ్వటం లేదు. పార్టీలో ఉండి ఉంటే చిరంజీవి ఇలా చేయడాన్ని ఖండిస్తున్నాం" అని జగ్గారెడ్డి కాంగ్రెస్‌ని ఉద్దేశించి అన్నారు.అయితే..జగ్గారెడ్డి వ్యాఖ్యలపై సొంత పార్టీలో విమర్శలు వస్తున్నాయి. ఇప్పుడు అనవసరంగా ఆయనను రాజకీయాల్లోకి ఎందుకు లాగుతున్నారని.. లేనిపోని విమర్శలు చేసి.. పార్టీని ఎందుకు బజారున పడేస్తారని కొందరు నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. రైతులకు మద్దతిచ్చే విషయంపై చిరంజీవి వ్యవహారాన్ని పార్టీ అధిష్టానం.. పట్టించుకోవటం లేదు. అసలు ఆయన పార్టీలో ఉన్నారో లేదో తెలియదు. అలాంటప్పుడు చిరంజీవిని అనవసరంగా రాజకీయాల్లోకి లాగడం వృథా! అని కొందరు నాయకులు ఉన్నారు.

# వర్మ జోరు...

అమరావతి,పిఠాపురం నుంచి ఏపీలో ఎన్నికల వేళ ఎస్వీఎస్ఎన్ వర్మ పేరు మారుమోగిన సంగతి తెలిసిందే. ఆయన టీడీపీ నుంచి టికెట్ ని ఆశించారు. అయితే అనూహ్యంగా అది పవన్ కి పొత్తులో వెళ్లిపోయింది ఆనాడు వర్మ అనుచరులు చేసిన హంగామా అంతా ఇంతా కాదు, నిరసనలతో మరోసారి ఏపీని ఆకట్టుకున్నారు. మొత్తానికి చంద్రబాబు సర్దిచెప్పడంతో వర్మ జనసేన గెలుపునకు పూర్తిగా సహకారం అందించారు.ఇక ఎన్నికలు ముగిసాయి. జనసేన భారీ మెజారిటీతో గెలిచింది. అయిఎత వర్మకు ఇచ్చిన హామీ మాత్రం నెరవేరలేదు అని అంటున్నారు. ఎమ్మెల్సీగా వర్మకు తొలి విడతలోనే చాన్స్ ఇస్తారని అనుకుంటే

# సమస్యలపై నిలదీయాల్సిందే !



డిల్లీ: వచ్చే పార్లమెంట్ సమావేశాలు అందరికీ కీలకమే. బడ్జెట్ సమావేశాలు కావడంతో కేటాయింపులపై అన్ని రాష్ట్రాలు ఎదురుచూస్తున్నాయి. అలాగే వేతన జీవులు ఇన్‌కమ్ ట్యాక్స్ స్లాబుల కోసం ఎదురు చూస్తున్నారు. గత పదేళ్లుగా ఈ సమస్యను పక్కదారి పట్టించి నిర్మలా సీతారామన్ గారడీ విద్యను ప్రదర్శించారు. అలాగే జీఎస్టీ స్లాబులను తగ్గించాల్సి ఉంది. అనేక రకాలైన సరుకులపై ఇబ్బడిముబ్బడిగా జీఎస్టీ వేస్తున్నారు. హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ పథకాలపైనా ఇష్టారాజ్యంగా జీఎస్టీ వాయిస్తున్నారు. వ్యాపారులు జీఎస్టీ తదితర వెసలుబాటు కోసం చూస్తున్నారు. ఇవన్నీ కూడా చర్చించాలి. ఎంపిలు ఈ విషయాలను అవగాహన చేసుకుని, ప్రజలపై పడుతున్న భారాలపై పార్లమెంట్ వేదికగా చర్చ చేయాలి. ఇదే క్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాలు కూడా కేటాయింపుల కోసం ఎదురు చూస్తున్నాయి. విభజన సమస్యలపై ఉమ్మడిగా పోరాడాలన్న సంకల్పం ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య కనిపిస్తోంది. ఇటీవలే ఇరు రాష్ట్రాల సిఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబులు కలిసి చర్చించుకున్నారు. అలాగే కేంద్రం కూడా అనేక విషయాల్లో హామీలను నెరవేర్చాల్సి ఉంది. నిజానికి చట్టబద్దంగా రావాల్సిన అనేక అంశాల విషయంలో కలసి పోరాడాలన్న అభిప్రాయం గతంలో పాలించిన తెలుగు రాష్ట్రాల సిఎంలు ప్రకటించ లేదు. కేంద్రం కూడా ఇరు రాష్ట్రాలపై బెదిరింపు ధోరణిలో వ్యవహరిస్తూ వచ్చింది. కానీ ఇప్పుడలా చేయడానికి లేదు. సమస్యలను దాటవేయడం ఇక కుదరదు. పార్లమెంట్ సమావేశాలు జరుగబోతున్న క్రమంలో తాజాగా ఇప్పుడు ఇరు రాష్ట్రాల సిఎంలు సమస్యలపై ఉమ్మడి అవగాహనకు రావాలి. చట్టసభల్లో ప్రభుత్వాన్ని కలసికట్టుగా నిలదీసేలా కార్యాచరణ సిద్దం చేసుకోవాలి. ముందుగా విభజన సమస్యలను గుర్తించి వాటిని పార్లమెంట్ ఉభయసభల్లో నిలదీయాలి. కేంద్రం సమస్యలను పరిష్కరించడం లేదన్న విషయాన్ని దేశం దృష్టికి తీసుకుని రావాలి. సమస్యలను గట్టిగా నిలదీయలేక పోవడంతో కేంద్రం కూడా ఇంతకాలం ఉదాసీనంగా ఉంటోంది. రాష్ట్రాలను ఉద్ధరించామన్న ధోరణిలో ఉంది. ఈ క్రమంలో కేంద్రం చూసీచూడ నట్టుగా వ్యవహరిస్తోంది. అంతేకాకుండా చట్టబద్దంగా రావాల్సిన నిధులను కూడా ఉదారంగా ఇచ్చినట్లుగా ప్రకటించుకుంటోంది. అలాగే నిధుల విషయంలో నిక్కచ్చిగా ఉండాలి. కేంద్ర పథకాల నుంచి వచ్చిన డబ్బుల పైనా జవాబుదారీతనం చూపాలి. కేంద్రం ఏయే పథకాల కిద ఎంతెంత డబ్బులు ఇస్తూ వచ్చిందో తెలుగు రాష్ట్రాల సిఎంలు ప్రకటించాలి. ఈ క్రమంలో విభజన సమస్యల విషయంలో ఉమ్మడి పోరాటానికి సిద్దంకావాలి. ముఖ్యంగా ఎపిలో ఎన్‌డిఎ కూటమి సర్కార్ ఉన్నందున స్నేహపూర్వక వాతావరణంలో అయినా కేంద్రంతో పోరాడాలి. అలాగే ఆర్థికరంగం దివాళా తీస్తున్నా నగదు బదిలీ పథకాలను ఎంతమాత్రం కొనసాగించడం సరికాదు. ఏపీ విభజన చట్టంలో ఇచ్చిన వెనుకబడ్డ ప్రాంతాల ప్రత్యేక ప్యాకేజీ, ఏపీ ఆర్థిక లోటు భర్తీ గురించి గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్మోహన్ రెడ్డి ఎక్కడా ప్రస్తావించ లేదు. ఆంధ్రుల హక్కుగా నిర్మాణం జరిగిన విశాఖ ఉక్కు ప్రైవేటీ కరణ నిలిపి వేతకు కూడా జగన్ ప్రభుత్వం కేంద్రాన్ని నిలదీయలేకయింది. ఈ క్రమంలో ప్రైవేటీకరణను ఆపేయడంతో పాటు, దానికి నిధులు కేటాయించి బలోపేతం చేయించే బాధ్యతను టిడిపి, బిజెపిలు ఉమ్మడిగా తీసుకోవాలి. ఈ విషయంలో కేంద్రంపై ఒత్తిడి పెంచాలి. ఇంతకాలం విశాఖ ఉక్కు కార్మికులకు కేంద్రం భరోసా ఇవ్వలేకపోయింది. ఫలితంగా కార్మికులు ఆందోళన మార్గం వీడలేదు. విశాఖ ఉద్యమాన్ని రాజకీయకోణంలో కాకుండా కార్మికుల డిమాండ్లకు పరిష్కారం చూపే విధంగా నడచుకోవాలి. ప్రత్యేక హోదాను గత ప్రభుత్వం కేంద్రానికి తాకట్టు పెట్టింది. పోలవరం ప్రాజెక్టును అటకెక్కించారు. అదిగో... ఇదిగో అన్న ప్రాజెక్టు పనులను నత్తనడకలా చేశారు. భారీ వర్షాలు కురిసి నీరు వృధాగా పోతున్నా మరో రెండేళ్లలోను పోలవరం పూర్తి అవుతుందన్న నమ్మకం లేకుండా చేశారు. గతంలో 77 శాతం పూర్తి చేసిన పోలవరం పనులను ఐదేళ్ళ పాలనలో మరో పది శాతం కూడా పూర్తి చేయలేక పోయారు. దీనిపై కేంద్రాన్ని నిలదీసే పరిస్థితి లేకుండా అధికశాతం లెక్కలు వేసి కేంద్రం మొండికేసేలా చేశారు. వివిధ అంశాలపై పార్లమెంటులో పోరాడాలని నిర్ణయించినందున, అందుకు సన్నద్దంగా ఉండాలని లెఫ్ట్ తదితర పార్టీలో కోరుతున్నాయి. పోలవరం, విశాఖ ఉక్కు,రాజధానిపై స్పష్టమైన వైఖరితో ముందుకు సాగాల్సి ఉంది. ఐదేళ్లుగా రాజధాని లేని రాజ్యంగా ఎపి వెలుగొందుతోంది. మూడు రాజధానులు అంటూ ఆంధ్రుల రాజధాని అమరావతిని దేశ ప్రజల ముందు నవ్వులపాలు చేశారు. మొత్తంగా ఇరు రాష్ట్రాలకు సంబంధించి అనేక సమస్యలు ఇప్పుడు కేంద్రం ముందున్నాయి. బయ్యారం ఉక్కు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, భద్రాచలంలోని విలీన మండలాలు, నిధుల కేటాయింపు తదితర అంశాలన్నీ పరిష్కరించాల్సి ఉంది. అలాగే పోలవరం, అమరావతి, కడప ఉక్కు, భోగాపురం ఎయిర్‌పోర్టువంటివన్నీ త్వరగా పూర్తి చేసుకోవాల్సిం ఉంది. రోడ్ల విస్తరణ,ట్రిపుల్ ఆర్ రహదారి నిర్మాణం తదితర అంశాలపై స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ఈ క్రమంలో కేంద్రం కూడా ఉదారంగా వ్యవహరిం చాలి. అభివృద్దిపై దృష్టి సారించేలా నిధుల కేటాయింపులు చేయాలి. అలాగే విభజన సమస్యలపై కమిటీ ఇచ్చిన సూచనలు పాటించాలి. ఇరు రాష్ట్రాల సిఎంలతో కలసి చర్చించి పరిష్కారానికి చొరవ చూపాలి. ఇప్పటికే పదేళ్లు గడిచాయి. ఇంకా తాతత్సారం చేయడం ఎంతమాత్రం మంచిది కాదని గుర్తించాలి. గతానికి భిన్నంగా మోడీ తన పాలనా తీరును ముందుగా మార్చుకుంటే తప్ప వీటిని సమస్యలుగా గుర్తించలేరు.

# వేట నిషేధ పరిహారం జాబితాపై రీ సర్వే



శ్రీకాకుళం: చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు అందిస్తున్న పరిహారాన్ని రూ.20 వేలకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆ మొత్తాన్ని ఈ ఏడాది నుంచే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. దీంతో లబ్ధిదారుల జాబితాపై మరోసారి రీ సర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. అధికారులు మరోసారి సర్వే పనిలో ఉన్నారు. జాబితా ఒక కొలిక్కి వచ్చిన తర్వాత పరిహారం పెంపుపై మార్గదర్శకాలు వెలువడవచ్చని అధికారులు చెప్తున్నారు. ఏటా ఏప్రిల్ 15 నుంచి జూన్ 14వ తేదీ వరకు చేపల వేటపై నిషేధం అమలవుతోంది. ఈ నేపథ్యంలో ఉపాధి కోల్పోయిన మత్స్యకారులకు ఈ 61 రోజుల పాటు ఏటా రూ.పది వేల చొప్పున పరిహారంగా గత వైసిపి ప్రభుత్వం ఇచ్చింది. దీనికి మరో రూ.10 వేలు కలిపి రూ.20 వేలు ఇస్తామని గత ఎన్నికల్లో టిడిపి హామీ ఇచ్చింది. ఈ ఏడాదికి సంబంధించి ఇప్పటివరకు పరిహారం సొమ్మును మత్స్యకారుల ఖాతాల్లో జమ చేయలేదు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండడం, లబ్ధిదారుల సర్వే చాలా ఆలస్యంగా చేపట్టడంతో పరిహారం ఇంకా జమకాలేదు.రాష్ట్రంలో చేపల వేటపై ఆధారపడి బతుకుతున్న మత్స్యకారులందరికీ భృతి అందించడానికి అనుగుణంగా జాబితాలను సిద్ధం చేయాలని, రీ సర్వే నిర్వహించాలని వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఈ నెల పదో తేదీన అమరావతిలో మత్స్యశాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు మరోసారి జాబితాలను తనిఖీ చేస్తున్నారు. దీంతోపాటు సాంకేతిక కారణాలతో బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ కాని పరిస్థితులు గతంలో తలెత్తిన నేపథ్యంలో ఆధార్, బ్యాంకు ఖాతాల పత్రాలను పరిశీలిస్తున్నారు. వాస్తవానికి ఈ ఏడాది మే రెండో తేదీన మొదటిసారి సర్వే నిర్వహించారు. జూన్ రెండో తేదీ నాటికి ప్రాథమిక జాబితా పూర్తయింది. ఆ జాబితా ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 1,30,128 మంది మత్స్యకారులను సర్వే చేశారు. వీరిలో ప్రాథమికంగా 1,05,387 మందిని అర్హులుగా గుర్తించారు. మత్స్యకార భరోసాకు గత ప్రభుత్వం విధించిన రకరకాల కారణాలతో 24,741 మందిని అనర్హులుగా పెండింగ్‌లో ఉంచారు.డీజిల్ వాడకం నిబంధనపై నిర్ణయమేమిటో?: మత్స్యకార భరోసా చెల్లింపునకు గత ప్రభుత్వం డీజిల్ వాడకాన్ని మెలిక పెట్టింది. మత్స్యకారుల బోట్లకు ప్రభుత్వం ఏడాదికి లీటరుకు రూ.9 చొప్పున సబ్సిడీతో 300 లీటర్ల డీజిల్‌ను అందిస్తోంది. కనీసం వంద లీటర్లనూ వినియోగించని వారిని అనర్హుల జాబితాలో చేర్చినట్లు తెలుస్తోంది. గతేడాది ఈ నిబంధన ఉన్నా మినహాయింపు ఇచ్చింది. ఈ సంవత్సరం దాన్ని అమలు చేయాలని నిర్ణయించి, అందుకనుగుణంగా జాబితాను తయారు చేశారు. అదే అమలైతే రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 18 వేల మంది అనర్హులుగా మారనున్నారు. దీనిపై అధికారులు ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ నిర్ణయం కోసం అంతా ఎదురుచూస్తున్నారు. ఆ నిబంధనలు యథాతథమేనా?: మత్స్యకార భరోసాకు గత ప్రభుత్వం అనేక నిబంధనలు విధించింది. పరిహారం పొందేందుకు 18 నుంచి 60 ఏళ్ల వయసు, కుటుంబంలో ఒకరికి మాత్రమే సాయం, మత్స్యకార పెన్షన్ పొందుతున్న వారిని వడపోశారు. పల్లం భూమి మూడు ఎకరాలుగానీ, మెట్టు పది ఎకరాలకుగానీ మించి ఉన్న వారిని, నాలుగు చక్రాల వాహనం ఉన్న వారిని, కుటుంబ విద్యుత్ వినియోగం 300 యూనిట్లకు మించి వాడిన వారిని అనర్హుల జాబితాలో చేర్చారు. కుటుంబంలో ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లలో పనిచేసే ఉద్యోగులు ఉంటే వారిని అనర్హులుగా పేర్కొంది. కుటుంబంలో ఎవరైనా ఆదాయపు పన్ను చెల్లిస్తుంటే వారికీ పథకం వర్తింపజేయలేదు. టిడిపి కూటమి ప్రభుత్వ ఏర్పాటు తర్వాత నిబంధనల్లో కొంత సడలింపు ఉంటుందని మత్స్యకారులు భావించారు. పరిహారం జాబితాలపై రీ సర్వే చేపట్టాలని ప్రభుత్వం సూచించిందే తప్ప, కొత్త జాబితాలను రూపొందించాలని ఎక్కడా చెప్పలేదు. దీంతో, నిబంధనలు యథాతథంగా ఉంటాయని అధికారులు భావిస్తున్నారు.

# ఇంటి చుట్టూ చల్లితే చాలు.. ఎంతటి విషసర్పమైనా పరార్..!

వర్షాకాలంలో పాములు, తేళ్లు ఇళ్లలోకి వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. వరదల కారణంగా పాములు వెచ్చని ప్రదేశాలను వెతుక్కుంటూ జనావాసాల్లోకి చేరుతుంటాయి. షూ రాక్‌లు, కోళ్ల గూళ్లు, ఇంటి సందులు, బాత్‌రూమ్‌లలో దూరి నక్కి ఉంటాయి. ఇలా పాములు ఇళ్లలోకి దూరకుండా చేసేందుకు ప్రజలు ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అయినప్పటికీ సందు దొరికితే చాలు పాములు ఇళ్లలోకి ప్రవేశిస్తుంటాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పాముల బెడద ఎక్కువగా ఉంటుంది.. అటువంటి పరిస్థితులలో పాములు మీ ఇంటి పరిసరాల్లోకి రాకుండా ఉంచే కెమికల్స్, స్ప్రేలు కొన్ని ఉన్నాయి. అవి పాముల పాలిట లక్ష్మణరేఖగా పనిచేస్తాయి. వాటిని ఉపయోగించినట్టయితే, పాములు మీ ఇంటి దరిదాపుల్లోకి కూడా రాకుండా ఉంటాయి.వాస్తవానికి, వర్షాల సమయంలో, పాముల పుట్టలు, రంధ్రాలు నీటితో నిండిపోతాయి. దీని కారణంగా పాములు రక్షణ కోసం పరిగెడుతుంటాయి. పొడి ప్రదేశంలో దాక్కుంటారు. మీ ఇంటి చుట్టుపక్కల రంధ్రాలు, చిదూ, పాములు దూరేందుకు అనుకూలంగా ఉండే ప్రదేశాల్లో ఎప్పటికప్పుడు ఫినాయిల్ ద్రవాన్ని చల్లుకోవాలని నిపుణులు చెబుతున్నారు. వర్షాకాలంలో ఇంట్లోని మూలలు, కోళ్లగూడు, పశువుల పాకలు, బాత్‌రూమ్ వంటి ప్రదేశాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అప్పుడప్పుడు ఫినాయిల్ పిచికారీ చేస్తే పాములు ప్రవేశించవు. ఎందుకంటే, ఇందులో కార్బోలిక్ యాసిడ్ ఉంటుంది. దీని వాసన వల్ల పాములు, తేళ్లు, క్రిములు ఇంట్లోకి రావు. ఇంట్లోని స్టోర్ రూమ్, చెత్త ఏరియాని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటూ ఉండాలి. ఇంటి చుట్టూ కార్బోలిక్ యాసిడ్ చల్లితే పాములు రావు. మీరు బహిరంగ ప్రదేశంలో ఫినాయిల్ పిచికారీ చేస్తే, వర్షం పడినప్పుడు వర్షం నీటితో పాటు కొట్టుకుపోతుంది. అందువల్ల, మీరు మీ ఇంటి చుట్టూ ఒరిజినల్ కార్బోలిక్ యాసిడ్‌ను పిచికారీ చేయాలి. దాని ప్రభావం ఒక వారం పాటు ఉంటుంది. వాసన వస్తూనే ఉంటుంది. దీని కారణంగా పాము ఇంట్లోకి ప్రవేశించదు.

# వంద రోజుల టార్గెట్!

అమరావతి, శ్రీ సత్య సాయి జిల్లాలో అత్యంత ప్రమాదకర మత్తు పదార్థం గంజాయి అమ్మకాలు, వాడకాలు జోరుగా సాగుతున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గంజాయి మత్తుకు యువకులు, కార్మికులు బానిసలుగా మారి తమ విలువైన జీవితాలను బుగ్గిపాలు చేసుకుంటున్నారు. జిల్లా లో ఏదో ఒక ప్రాంతంలో గంజాయి ఇతర మత్తు పదార్థాలు దొరుకుతూనే ఉన్నాయి. కానీ పూర్తి స్థాయిలో నివారణ చర్యల్లో పోలీస్ యంత్రాంగం విఫలమైందనే విమర్శలు తప్పటం లేదు. అసలు గంజాయి ఎక్కడ నుండి వస్తోంది,? ఎవరు అమ్ముతున్నారు? ఏమిటి అనే విషయాలపై పోలీసు నిఘా విఫలమైందందే కేవలం ఆరోపణ కాదు. నిఘా లోపంతోనే గంజాయిఅమ్మకం పెరిగిందనే ఆరోపణలు ఉన్నాయి. హిందూపురం, పెనుకొండ, పుట్టపర్తి, కదిరి, మడకశిర ప్రాంతాలలో గంజాయి వినియోగం అధికంగా జరుగుతోందని తెలుస్తోంది. ముఖ్యంగా హిందూపురం, పెనుకొండ పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం కావడంతో కార్మికులు అధిక సంఖ్యలో ఈ ప్రాంతంలో పనిచేస్తున్నారు. ఇందులో అత్యధికం మంది వలస కార్మికులు. ముఖ్యంగా ఒరిస్సా, బీహార్, చత్తీస్ ఘడ్, రాజస్థాన్, యూపీ తదితర రాష్ట్రాల నుంచి వేలాది మంది కార్మికులు శ్రీ సత్య సాయి జిల్లాలో అటు పారిశ్రామిక రంగంలోనూ, ఇటు నిర్మాణ రంగంలోనూ అత్యధికంగా పనిచేస్తున్నారు. వీరంతా శ్రమ జీవులు కారణంగా తరచూ గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారని తెలుస్తోంది.

ఈ మత్తులోనే అఘాయిత్యాలు

మత్తుకు బానిసలుగా మారిన యువకులు పలు అఘాయిత్యాలకు పాల్పడినఘటనలు అనేకం జిల్లా వ్యాప్తంగా జరిగాయి. హిందూపురం రూరల్ పరిధిలోని గొల్లపురానికి చెందిన కొంతమంది యువకులు గంజాయి మత్తులో ఉండి సతీష్ అనే యువకుడిని విచక్షణారహితంగా కొట్టారు. బాధితుడు బెంగళూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. ఇదే హిందూపురం పట్టణంలో లేపాక్షి కి చెందిన ఒక యువకుడిని అర్ధరాత్రి సమయంలో కొందరు వ్యక్తులు గంజాయి మత్తులోనే చితకబాది అతని వద్ద కొంత నగదు తీసుకున్నారు. ఈ విషయంపై పోలీసులు కేసు సైతం నమోదు చేశారు. గత ఏడాది రైలులో రవాణా అవుతున్న గంజాయిని స్థానిక రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకోగా అందులో హిందూపురం పట్టణానికి చెందిన యువకుడి పాత్ర ఉందని పోలీసులు అరెస్టు చేశారు. ఇలా జిల్లాలోని అనేక ప్రాంతాలలో గంజాయి బానిసలుతమ వద్ద డబ్బులు లేనప్పుడు ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారి పైన, ఒంటరిగా ఉన్న వారి పైన దాడులకు పాల్పడుతున్నారు.

పారిశ్రామిక వాడలలో..

ప్రముఖ వ్యాపార పారిశ్రామిక కేంద్రం హిందూపురం, పెనుకొండ ప్రాంతంలో గంజాయి వాడకం అధికంగా ఉందని తెలుస్తోంది. పట్టణాల్లోని యువత, గ్రామీణ వాసులు, పారిశ్రామిక వాడ కార్మికులు గంజాయి వ్యసనంలో కూరుకుపోతున్నారు. గత పాలకులు గంజాయి అరికట్టే విషయంలో తగిన శ్రద్ధ చూపకపోవడంతో విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు, వాడకం జరిగిందనే విమర్శలు ఉన్నాయి. అంతేకాకుండా కర్ణాటక సరిహద్దు ప్రాంతం మడకశిర నియోజకవర్గం ఆయా మండలాల పరిధిలోని గ్రామాలలో గుట్టుగా గంజాయి పంట సాగు సైతం జరుగుతోందని తెలిసింది. ఇదివరకు రొళ్ళ, అమరాపురం మండలాల పరిధిలో గంజాయి సాగుకు సంబంధించి రైతులు పైన పోలీసులు కేసులు సైతం నమోదు చేసిన విషయం తెలిసిందే.

యథేచ్ఛగా రవాణా

గంజాయి రవాణా జిల్లాలో యదేచ్ఛగా సాగుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా రైలు, బస్సుల్లో సంచుల్లో పెట్టుకొని కొంతమంది, ప్రత్యేకంగా తయారుచేసిన కంటైనర్ల ద్వారా, బిచ్చగాళ్ళ ద్వారా కిలోలు కిలోలు గంజాయి జిల్లాకు చేరుతోంది. అదేవిధంగా జిల్లా మీదుగా బెంగళూరు, చెన్నై వంటి నగరాల కు సైతం రవాణా సాగిస్తున్నారు. గతంలో కొడికొండ చెక్ పోస్ట్ వద్ద ఒక కంటైనర్ లో సుమారు నాలుగు నుంచి ఐదు కోట్లు విలువ చేసి గంజాయి స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఇక ఐదు నుంచి పది కిలోల గంజాయిని అనేక సందర్భాలలో జిల్లాలోని పోలీసులు పట్టుకుంటూనే ఉన్నారు. ప్రధానంగా కదిరి, హిందూపురం, ధర్మవరం పెనుకొండ ప్రాంతాలలో గంజాయి కేసులు అనేకం నమోదయ్యాయి. రైల్వే స్టేషన్, బస్టాండ్ లో, చాయ్ కేంద్రాలు కొన్ని ప్రాంతాలలో కళాశాలల వద్ద,ప్రధాన జంక్షన్ల వద్ద గంజాయి అమ్మకాలు సాగుతున్నట్లు తెలుస్తోంది.

చాయ్ సెంటర్లే అడ్డాలు

శ్రీ సత్యసాయి జిల్లాలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న వివిధ కంపెనీల చాయ్ కేంద్రాలు గంజాయి కి అడ్డాగా మారాయి అనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. శ్రీ సత్యసాయి జిల్లాలోని హిందూపురం, పెనుకొండ, ధర్మవరం కదిరి పట్టణాలలో ఇటీవల కాలంలో చాయ్ కేంద్రాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. హిందూపురంలోని బెంగళూరు రోడ్డు, పరిగి రోడ్డు, అనంతపురం రోడ్డు, అదేవిధంగా కదిరి రోడ్డు ఇంకా లేపాక్షి రోడ్డు లలో అనేక కంపెనీలకు చెందిన చాయ్ కేంద్రాలు వెలిశాయి. అదేవిధంగా పెనుకొండ, ధర్మవరంలోనూ చాయ్ కేంద్రాలు అనేకం వెలిశాయి. కదిరిలో మదనపల్లి రోడ్డు, హిందూపురం రోడ్డు, అనంతపురం రోడ్డు లలో కనీసం ఒక్కొక్క రోడ్డుకు ఐదు ఆరు పెద్ద పెద్ద చాయ్ కేంద్రాలు ఉన్నాయి. ముఖ్యంగా ప్రముఖ కంపెనీలు తిప్పరా మీసం, చాయ్ జాయ్, బిగ్ బాస్ చాయ్, టీ అండ్ టీ , మిస్టర్ టీ ఇంకా స్థానికంగా వివిధ పేర్లతో తేనేటి కేంద్రాలు నిత్యం జనం తో కిటకిటలాడుతున్నాయి. ముఖ్యంగా యువత అధికంగా చాయ్ కేంద్రాలలో గంటల తరబడి ఉంటూ వస్తున్నారు. అక్కడే గంజాయి కి సంబంధించిన కార్యకలాపాలు సాగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలతో ..

రాష్ట్రవ్యాప్తంగా గంజాయి సమస్యను దృష్టిలో పెట్టుకొని, నూతనంగా రాష్ట్ర డీజీపీ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ద్వారకా తిరుమలరావు గంజాయి నివారణ పై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇందులో భాగంగా ఇటీవలనే తిరుపతి లో రాష్ట్రస్థాయిలో ఎస్పీల సమావేశం నిర్వహించారు. గంజాయి పై ప్రత్యేకంగా చర్చించారు. గంజాయి అరికట్టడం కోసం ప్రత్యేకంగా టాస్క్ ఫోర్స్ బృందాలు ఏర్పాటు చేసి, వంద రోజులు పాటు ఇదే సమస్యపై నిఘా పెట్టి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకొని గంజాయిని నివారించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను తక్షణం చేపట్టి వెంటనే రంగంలోకి దిగి గంజాయి నివారణకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవడం జరగాలని డీజీపీ ఆయా జిల్లా ఎస్పీలను ఆదేశించారు. ఇందులో భాగంగా ఆ దిశగా జిల్లా పోలీస్ యంత్రాంగం పూర్తిస్థాయిలో పనిచేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఇప్పటికే జిల్లాకు నూతన ఎస్పీగా వి రత్నాను నియమించారు. ఇక్కడ ఉన్న ఎస్పీ మాధవరెడ్డిని మన్యం జిల్లా పార్వతీపురానికి బదిలీ చేశారు. నూతన ఎస్పీ వి రత్న బుధవారమే పదవి బాధ్యతలు చేపట్టారు. పోలీస్ వ్యవస్థ పై నమ్మకం పెంచేందుకు కృషి చేస్తానని ఆమె చెప్పారు. మరి నూతన ఎస్పీ వి రత్న ఆధ్వర్యంలో జిల్లాలో గంజాయి నివారణకు 100 రోజుల టార్గెట్ లో గంజాయి విక్రదారులను గుర్తిస్తారా? పెడ్లర్లను పట్టుకుంటారా? ఇందుకు ఎలా ంటి చర్యలు తీసుకుంటారనేది ప్రశ్నార్థకంగా మారింది. ఏదేమైనా వంద రోజుల్లో గంజాయి మాఫియా భరతం పడితే.. మామూలు విశేషం కాదు. పోలీసు చరిత్రలోనే సరి కొత్త అధ్యాయం కాగలదంటే అతిశయోక్తి కాదు.

# పెద్ద వాగు ప్రాజెక్టు కొట్టుకుపోవడంపై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ సీరియస్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని పెదవాగు కొట్టుకుపోవడంపై జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. వర్షాకాలానికి ముందు పెదవాగు ప్రాజెక్టు స్థితిగతులు ఏంటి అనే వివరాలను తనిఖీలు చేశారా? పెదవాగుకు సంబంధించిన సమగ్ర వివరాలు, ప్రాజెక్టు పూర్తిగా కొట్టుకోవడానికి గల కారణాలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన నలుగురికి మెమోలు జారీ చేసింది. పెదవాగు ప్రాజెక్టు పరిధిలో 30 మంది పనిచేయాల్సి ఉండగా.. కేవలం 10 మంది మాత్రమే పనిచేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రాజెక్టు విషయంలో నిర్లక్ష్యం వహించిన ఈఈ సురేశ్‌కుమార్, డీఈఈ కృష్ణ, ఏఈఈ కృష్ణతో పాటు మరో అధికారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ సెక్రటరీకి భద్రాద్రి జిల్లా చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల అంతులేని నిర్లక్ష్యం కారణంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని పెదవాగు ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు అపారనష్టం వాటిల్లింది. దశాబ్దాల చరిత్ర కలిగిన పెదవాగు ప్రాజెక్టు పరిధిలో 16,500 ఎకరాల ఆయకట్టు ఉండగా సుమారు 14 వేల ఎకరాలు ఆంధ్రప్రదేశ్ పరిధిలో ఉన్నది. తెలంగాణ ఏర్పాటు తరువాత ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వ పరిధిలోని గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు అప్పగించారు. ఆయకట్టు దామాషా ప్రకారం ప్రాజెక్టు నిర్వహణ, పర్యవేక్షణ వంటి వ్యయంలో 80 శాతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 20 శాతం తెలంగాణ ప్రభుత్వం భరించాలని నిర్ణయించారు. ప్రాజెక్టు హెడ్‌వర్క్ తెలంగాణ పరిధిలో ఉండటంతో వీటి పర్యవేక్షణ తెలంగాణ జలవనరులశాఖ అధికారులు చూస్తున్నారు. అసలు విషయానికొస్తే.. ఆంధ్రప్రదేశ్ ఎగువ ప్రాంతంలో కొద్దిరోజులుగా భారీగా వర్షాలు కురుస్తుండటంతో నీరు ప్రాజెక్టులోకి చేరి ఆనకట్టకు మూడుచోట్ల గండిపడింది. అధికారులు సరైన అంచనా వేసి ముందే నీటి విడుదల చేసి ఉంటే ప్రమాదం తప్పేది. కానీ అలా జరగకపోవడంతో వేలాది ఎకరాల పంట నీట మునిగింది. పొలాల నిండా ఇసుకమేట వేసింది. దాన్ని తొలగించడానికి ఎకరానికి రూ.30 వేల వరకు ఖర్చు అవుతుండటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. 20 శాతమే వాటా కలిగినప్పటికీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.1.20 కోట్లు మంజూరు చేయగా ప్రాజెక్టు ఆధునీకరణ పనులు పూర్తిచేశారు. ప్రస్తుతం పెదవాగుకు గండిపడటంతో దాదాపు 12 వందల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్టు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. అందులో 400 ఎకరాల వరి, 350 పత్తి, 50 ఎకరాలకుపైగా ఆయిల్‌పామ్ పంట దెబ్బతినగా మరో 300 ఎకరాల్లో ఇసుక మేట వేసినట్టు తెలుస్తున్నది. పొత్తూరు, బచ్చువారిగూడెం, నారాయణపురం, వద్దిరంగాపురం, ఖమ్మంపాడు తదితర ప్రాంతాల్లో అపారనష్టం సంభవించింది. పలుచోట్ల ఏపుగా పెరిగిన ఆయిల్‌పామ్ చెట్లు సైతం నీటి ప్రవాహానికి కొట్టుకుపోయాయి.

# ఏపీలో వీడని వాన .. ఏజెన్సీ జిల్లాల్లో రెడ్ అలెర్ట్



విజయవాడ :ఏపీలో జడివాన వీడలేదు. ఉత్తరాంధ్రాను వర్షాలు దంచుతున్నాయి. ఉభయ గోదావరి జిల్లాల్లో వరదలు పోటెత్తాయి. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ముంపు బెడద దాపురించింది. రాష్ట్రంలో భారీ ప్రాజెక్టుల్లో జలకళ పలకరిస్తుంటే.. చిన్న చితక డ్యామ్ లో వరద పోటెత్తుతోంది. వాగులు వంకలు ఉరుకులు పరుగులు పెడుతుంటే.. జనం రాకపోకలు స్థంభించాయి. అనేక జిల్లాల్లో రోడ్డు ధ్వంసమయ్యాయి. విద్యుత్తు స్తంభాలు నేలకొరిగాయి. లక్షలాది ఎకరాల్లో వరిపొలాలు మునిగిపోయాయి. ఇక రోజువారీ కూలీల పరిస్థితి దయనీయం. గత నాలుగు రోజులుగా పని లేదు. చేతిలో చిల్లి గవ్వలేదు. ముంపు ప్రాంతాల్లో పునరావస కేంద్రాల పుణ్యమాని గుక్కెడు నీళ్లు.. పట్టెడు అన్నం దొరకుతోంది. ఇక అధికారులు, ప్రజాప్రతినిధులు వరద ప్రాంతాల్లో పోటెత్తుతున్నారు. పరామర్శలు, సానుభూతి వచనాలు.. భరోసా హామీలు దంచుతున్నారు. ఏపీలో ఉత్తరాంధ్ర, కోస్తాజిల్లాల్లో భారీ వర్షాలు%% రాయలసీమలో ఓ మోస్తరు వానలు పడుతున్నాయి. కర్ణాటక, మహారాష్ట్రలో భారీ వర్షాలతో కృష్ణా, గోదావరి నదుల్లో నీరు పరవళ్లు తొక్కుతోంది. క్రమేపీ తీవ్రత పెరుగుతుంది. ఈ స్థితిలో గోదావరి, కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో వరదలు భారీస్థాయిలో ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఏపీలో చాలా జిల్లాల్లో వర్ష ప్రభావంతో రవాణా వ్యవస్థ స్తంభించింది. వందల గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. భారీగా పంట నష్టం జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. ఏలూరు, తూర్పుగోదావరి, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, ఎన్టీఆర్ జిల్లాలో భారీ వర్షాలు పడ్డాయి. అక్కడి చెరువులు, వాగులు పొంగిపొర్లాయి. దీంతో గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. చాలా చోట్ల రోడ్లు కోతకు గురయ్యాయి. ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో లక్షన్నర ఎకరాలో ఖరీఫ్ సాగుకు ఇబ్బంది తప్పలేదు. కాకినాడ, కోనసీమ జిల్లాల్లో ఉద్యాన పంటలూ దెబ్బతిన్నాయి. వర్షాలు, వరదల వల్ల ప్రాణ, ఆస్తి నష్టాలు జరిగిన్నట్లు అధికారులు చెబుతున్నారు. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరులో నీటిలో మునిగి యువకుడు, అల్లూరి జిల్లాలో ఇల్లు కూలి ఓ మహిళ, కృష్ణాలో ఓ వృద్ధురాలు చనిపోయారు. గోదావరి జిల్లాల్లో అలజడి తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాల్లోని చాలా గ్రామాలపై వరద ప్రభావం భారీగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఈ జిల్లాల్లోని 25 పశువుల కొట్టాలు నాశనం అయ్యాయి..చాలా చోట్ల ఇళ్లు దెబ్బతిన్నాయి. తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాల్లో 3 చోట్ల పునరావాస శిబిరాలు ఏర్పాటు చేశారు..దాదాపు 700లకుపైగా జనాన్ని పునరావాస కేంద్రాలకు తరలించారు. ఏలూరు జిల్లాలో గండిపోచ్చమ్మ ఆలయం పూర్తిగా నీట మునిగిపోయింది. ఏజెన్సీ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిచింది. బుట్టాయిగూడెం, కొయ్యలగూడెం, టి.నరసాపురం, వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో వాగులు పొంగాయి, పొలాలు నీట మునిగాయి. అధికారుల లెక్కల ప్రకారం ఏపీలో 600 కిమీటర్ల పైగా రోడ్లు దెబ్బతిన్నాయి. 200లకుపైగా విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. మూడు సబ్ స్టేషన్లు దెబ్బతిన్నాయి.

వాగుల పరవళ్లు.. వరద పోటు


ఎర్రకాలువకు వరద పోటెత్తింది. పశ్చిమ గోదావరి జిల్లా పెనుమంట్ర మండల నత్త రామేశ్వరంలో ఆలయంలోకి నీరు చేరింది. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో వాగులు పొంగిపొర్లుతున్నాయి. గుర్రాల వాగు ఉగ్రరూం దాల్చింది. కట్టలేరుకు వరద పెరగడంతో 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అక్కపాలెం రహదారిలోని వంతెన పైనుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల పరిధిలోని పలు గ్రామాల ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కంచికచర్ల మండలం చెవిటికల్లులోని లక్ష్మయ్యవాగు పొంగి ఆ గ్రామానికి రాకపోకలు స్తంభించాయి. కృష్ణాజిల్లా పెదపారుపూడి మండలం మోపర్రులో నారుమడులు నీటమునిగాయి. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలో రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలతో జనజీవనం స్తంభించింది. వర్షాల ధాటికి నందిగామ మండలం దాములూరు కూడలి వద్ద వైరా, కట్టలేరు ఉద్ధృతంగా ప్రవహిస్తోంది. కాజ్ వే మీదుగా వరద నీరు ప్రవహిస్తూ ఉండడంతో నందిగామ, వీరులపాడు మండలాల మధ్య రాకపోకలు నిలిపివేశారు. నల్లవాగు, కూచి వాగు ఉద్ధృతంగా ప్రవహిస్తున్నాయి. చందర్లపాడు పాటింపాడు మధ్య ఉన్న రహదారిపై గుర్రాల వాగు పొంగి ప్రవహిస్తుండగా వాహనాల రాకపోకలు నిలిపేశారు. ఎవరు వెళ్లకుండా పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఏలూరులోని తమ్మిలేరు పరివాహక ప్రాంతంలో వరద నీరు ఎక్కువగా చేరుట వలన తమ్మిలేరుచుట్ట ప్రక్కల నివసించే ప్రజలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టు పటిష్టత దృష్ట్యా క్షేత్ర స్థాయిలో ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి , ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్తమ్మిలేరు గట్లు స్థితిగతులను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.

జలాశయాల్లో .. జల కళ

భారీ వర్షాలకు కొన్ని జలాశయాలు నిండుకుండను తలపిస్తున్నాయి. అనకాపల్లి జిల్లా రావికమతం మండలంలోని కలాయణపులోవ జలాశయం రెండు గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. ఆంధ్ర-ఒడిశా సరిహద్దులోని డుడుమా జలాశయంలో నీటిమట్టం ప్రమాదస్థాయికి చేరింది. ముందు జాగ్రత్త చర్య అధికారులు 7వ నంబర్ గేటును ఒక అడుగు మేర ఎత్తి సుమారు వెయ్యి క్యూసెక్కులనీటిని దిగువకు వదులుతున్నారు. పల్నాడు జిల్లా మాచర్ల మండలంలోని ఎత్తిపోతల జలపాతం జలకళను సంతరించుకుంది. ఎగువ కురుస్తున్న వర్షాలకు ప్రవాహం పోటెత్తి 70 అడుగుల ఎత్తు నుంచి నీరు జాలువారుతోంది. కృష్ణా నదిలో జూరాల, శ్రీశైలం ప్రాజెక్టులకు వరద ప్రవాహం విపరీతంగా పెరిగింది. పులిచింతల, ప్రకాశం బ్యారేజీలకు కూడా నీటి ప్రవాహం కొనసాగుతోంది. ధవళేశ్వరం దగ్గర వరద పోటెత్తింది. లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ఇవాళ కూడా ధవళేశ్వరం దగ్గర భారీ వరద మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. రేపటిలోగా మొదటి ప్రమాద హెచ్చరికకు వరద చేరుతుందని అంచనా వేస్తున్నారు ఏజెన్సీ జిల్లాలకు రెడ్ అలర్ట్ ఏలూరు, అల్లూరి సీతారామరాజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందన్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. పార్వతీపురం మన్యం,నంద్యాల, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలకు ఛాన్స్ ఉందని వెల్లడించారు. కాకినాడ, కోనసీమ అంబేద్కర్ జిల్లా, గోదావరి జిల్లాలు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలలో అక్కడక్కడా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. పలు చోట్ల పిడుగులు పడే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు సూచించారు. ముఖ్యంగా పొలం పనులకు వెళ్లేవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఏపీలో యావరేజ్‌గా గంటకు 19 నుంచి 23 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని చెప్పింది. వర్షాల నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లొద్దని సూచించారు. ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలని అవసరం అయినేతే బయటకు రావాలని అధికారులు హెచ్చరించారు. ఇక గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి, కృష్ణా పరివాహక ప్రాంతాల్లో వరదలు ముంచెత్తుతున్నాయి. రోడ్లు కోతకు గురి కావడంతోపాటు, రహదారులపైకి పెద్దఎత్తున వర్షపు నీరు చేరింది.

# మాంసాహారాన్ని నిషేధిస్తే ఎలా?

న్యూఢిల్లీ,గుజరాత్ రాష్ట్రంలోని భావనగర్ జిల్లాలో ఉన్న పాలిటానా నగరం మాంసాహార అమ్మకాలను, వినియోగాన్ని నిషేధించడం ద్వారా ప్రపంచంలోనే మాంసాహారాన్ని నిషేధించిన మొట్టమొదటి నగరంగా పేరు తెచ్చుకుంది. ఒక విధంగా ఈ నిర్ణయం వివాదాస్పద విషయంగా కూడా మారింది. జైన మతస్థుల ప్రోద్బలంతో స్థానిక పాలనా యంత్రాంగం ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. ఈ నగరంలో అత్యధిక సంఖ్యాకులు జైనులే. శత్రుంజయ పర్వత ప్రాంతానికి అతి దగ్గరలో ఉన్న పాలిటానా జైన మతస్థులకు ఒక పుణ్యక్షేత్రం కూడా. ఈ నగరంలో జైనులకు సంబంధించి సుమారు 800 ఆలయాలున్నాయి. ఇందులో ఆదినాథ్ దేవాలయం ప్రపంచ ప్రసిద్ధి చెందింది. నగరంలోని 250 పైచిలుకు మాంసాహార దుకాణాలను శాశ్వతంగా మూసేయాలని డిమాండ్ చేస్తూ సుమారు 200 మంది జైన సాధువులు కొద్ది కాలం క్రితం పాలిటానాలో నిరాహార దీక్ష చేయడం జరిగింది. దాని ఫలితంగానే ఇప్పుడు అక్కడ మాంసాహారాన్ని నిషేధించాల్సి వచ్చింది. గుజరాత్ లోని వడోదర, అహ్మదాబాద్, జునాగఢ్ ప్రాంతాల్లో కూడా ఇటువంటి డిమాండ్లు క్రమంగా బయటికి వస్తున్నాయి. వాస్తవానికి, ఈ ధోరణి ఒక్క గుజరాత్ రాష్ట్రానికే పరిమితం కాలేదు. ఉత్తర భారతదేశంలోని అనేక పట్టణాల్లో మాంసాహార నిషేధానికి సంబంధించిన ఆందోళనలు, ఉద్యమాలు క్రమంగా ఊపందుకుంటున్నాయి. హర్యానాలోని కురుక్షేత్రలో, ఉత్తరాఖండ్ లోని హరిద్వార్‌లో, ఉత్తర ప్రదేశ్ లోని అనేక పట్టణాల్లో మాంసాహార రెస్టారెంట్ల మీద ఆంక్షలు విధించడం జరిగింది. మాంసం, చేపలు, గుడ్లను బహిరంగంగా విక్రయించడం మీద నిషేధాలు విధించడం జరిగింది. మాంసాన్ని, కోళ్లను ఎక్కువగా సరఫరా చేసే ముస్లిం మతస్థుల మీద దీని ప్రభావం పడుతుంది. మాంసాహారాన్ని భుజించే అత్యధిక సంఖ్యాకుల మీద కూడా దీని ప్రభావం పడుతుందనడంలో సందేహం లేదు. జైన మతస్థులు ఉల్లిపాయలు, ఆలుగడ్డలు, దుంప కూరల్ని, అదే విధంగా ముస్లిం మతస్థులు పంది మాంసాన్ని భుజించరు. ఆహార అలవాట్లు ఒక్కో ప్రాంతాన్ని బట్టి కూడా మారుతుంటాయి. ఉదాహరణకు, బీహార్ లోని మైథిలీ బ్రాహ్మణులు మాంసాహారం తీసుకుంటారు. బెంగాల్ లో తరతమ భేదం లేకుండా ప్రతి ఒక్కరూ చేపల వంటకాలను తింటారు. ఈశాన్య రాష్ట్రాల్లో కొన్ని వర్గాల వారు నల్ల కుక్క మాంసాన్ని విధిగా తినడం జరుగుతుంది. చైనాలో ప్రతి ప్రాణినీ తింటారనే విషయం అందరికీ తెలిసిందే. ఎటువంటి ఆహారం భుజించాలన్నది వ్యక్తిగత విషయం. తమ ఆహారపు అలవాట్లను, తమ ఆహార నియమాలను ఇతరుల మీద రుద్దడం ఏ విధంగానూ భావ్యం కాదు. తమకు కావాల్సిన ఆహారాన్ని ఎంచుకునే హక్కు ప్రతివారికీ ఉంటుంది. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వాలు మాంసాన్ని, మాంసాహార పదార్థాలను నియంత్రించవచ్చు. వీటి మీద శాశ్వతంగా నిషేధం విధించే బదులు రాష్ట్ర ప్రభుత్వాలు ఆలయాలు, పాఠశాలలు, ఇతర పవిత్ర ప్రదేశాలు, సున్నిత





ప్రాంతాలకు దూరంగా గొడ్డు మాంసం, చేపలు, కోళ్లు, గొర్రెలు, మెకల విక్రయాల కోసం ప్రత్యేక మార్కెట్లను ఏర్పాటు చేయడం కూడా సమంజసంగా ఉంటుంది. అత్యధిక సంఖ్యాక ప్రజల మనోభావాలను, ఆహార అలవాట్లను లెక్క చేయకుండా ప్రభుత్వాలు దౌర్జన్యంగా, ఏకపక్షంగా ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం భావ్యంగా కనిపించడం లేదు. ముస్లింలు, క్రైస్తవులే కాకుండా షెడ్యూల్డ్ తెగలు, షెడ్యూల్డ్ కులాలు, ఓబీసీలు, ఇతర వర్గాలు కూడా మాంసాహారాన్ని భుజిస్తారని, వీరిలో ఎక్కువ మందికి వీటి క్రయ విక్రయాలే జీవనాధారమని ప్రభుత్వాలు గుర్తించడం మంచిది. భూమిహార్లు, రాజపుట్లు వంటి అగ్రవర్ణాల వారు సైతం మాంసాహారాన్ని భుజించడం జరుగుతోంది. పాలిటానాలో కూడా వేలాది కుటుంబాలకు మాంసాహార విక్రయమే జీవనాధారం. మాంసాహార విక్రయాల మీద నిషేధం ఉన్న ఇతర ప్రాంతాల్లో కూడా చాలామంది వీటి మీదే ఆధారపడి జీవిస్తుంటారు. మాంసాన్ని, మాంసాహారాన్ని నిషేధించడమన్నది దేశ ప్రతిష్ఠను దెబ్బతీస్తుంది. మాంసాహార, శాకాహార పదార్థాల వినియోగంలో సమతూకం పాటిస్తూ, అన్ని వర్గాల ప్రజల ఆహార అలవాట్లను గౌరవిస్తూ, వారి జీవనాధారానికి భంగం కలగకుండా వ్యవహరిస్తూ ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉంటుంది. పైగా, మాంసాహారం మీద పూర్తి స్థాయి నిషేధించడం అనేది సాధ్యం కాదు. ఇది వ్యక్తి స్వేచ్ఛకు, అందరినీ కలుపుకునిపోయే తత్వానికి పూర్తిగా విరుద్ధం.

# వివాదాస్పదంగా ఐఏఎస్ స్మితా సబర్వాల్ ట్వీట్



హైదరాబాద్, సివిల్ సర్వీస్ ఉద్యోగాల్లో దివ్యాంగ కోటా ఎందుకు? ఇతర విభాగాల్లోని టెక్నికల్, ఆర్అండ్‌డీ, డెస్క్ జాబ్‌లు సరిపోతాయని రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ అభిప్రాయపడ్డారు. ఆదివారం ఎక్స్ వేదికగా చేసిన పోస్టులో ఈ విషయాన్ని వెల్లడించారు. దివ్యాంగులకు సివిల్ సర్వీస్ బాధ్యతలు సక్రమంగా నిర్వహించే సామర్థ్యం లేదని తెలిపారు. దివ్యాంగులంటే తనకు అపారమైన గౌరవం ఉన్నదని చెప్పారు. ఏదైనా విమానయాన సంస్థ పైలట్‌గా దివ్యాంగులను నియమిస్తుందా? ఒక దివ్యాంగ సర్జన్ వైద్యం చేస్తానంటే మీరు నమ్ముతారా? ఏఐఎస్ (ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్) ఉద్యోగం అంటేనే క్షేత్రస్థాయి పర్యటనలు, గంటలపాటు నిలబడటం, తమ వద్దకు వచ్చే ప్రజల సమస్యలను సావధానంగా వింటూ ఉండాల్సి ఉంటుంది. ఇందుకు శారీరకంగా ధృఢంగా ఉండాలి. అలాంటి ఉద్యోగాల్లో దివ్యాంగ కోటా ఎందుకు?' అని ఆమె ప్రశ్నించారు. ఆర్మీ మాదిరిగానే ఏఐఎస్‌ది కూడా 'ఫీల్డ్ జాబ్' అని పేర్కొన్నారు. ఇది తెలివికి సంబంధించిన ఉద్యోగం మాత్రమే కాదని, విరివిగా పర్యటిస్తూ, ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ, ప్రజాసమస్యలను పరిష్కరించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ ఉద్యోగ బాధ్యతల గురించి తనకు పూర్తిగా అవగాహన ఉన్నది కాబట్టే ఈ వ్యాఖ్యలు చేస్తున్నట్టు చెప్పారు.

# శ్రీశైలంకు లక్ష క్యూసెక్కులు.. ప్రమాదస్ధాయికి గోదావరి



హైదరాబాద్: అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తున్నాయి. మహారాష్ట్ర , కర్ణాటక చత్తిస్‌గఢ్ , ఒడిశా ప్రాంతాల్లో కృష్ణా, గోదావరి నదుల పరివాహకంగా ఉన్న వాటి ఉపనదులు వరదనీటితో గట్లు తన్నుకుని ప్రవహిస్తున్నాయి.. గోదావరి నదిలో నీటిమట్టం ప్రమాదకర స్థాయికి చేరుకుంటోంది. ఇప్పటికే ఆదివారం సాయంత్రం భద్రాచలం వద్ద నీటిమట్టం 43అడుగులకు చేరింది. కలెక్టరర్ జితేష్ పాటిల్ మొదటి పమాదహెచ్చరికను జారీ చేశారు. గోదావరి పరిహాయంగా ఎడతెరిపిలేని వర్షాలతో వరద ఉధృతి మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని కేంద్ర జలవనరుల సంఘం హెచ్చరికలు జారీ చేసింది. దీంతో సోమవారం ఉదయానికి గోదావరిలో నీటమట్టం 48అడుగులకు పెరిగే అవకాశాలు ఉన్నట్టు అంచనా వేస్తున్నారు. నదికి ఇరువైపులా పరివాహక గ్రామాలను అప్రమత్తం చేస్తున్నారు. ప్రాణహిత నదిద్వారా భారీగా వరదనీరు మేడిగడ్డకు చేరుతోంది. దీంతో ఈ బ్యారేజి వద్ద వరద ప్రవాహం 5.52లక్షల క్యూసెక్కులకు పెరిగింది. ఎగువన కూడా అన్నారం బ్యారేజికి 16870 క్యూసెక్కుల ప్రవాహం చేరుతుండటంతో బ్యారేజీలో మొత్తం 66గేట్లు తెరిచి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. దిగువన తుపాకులగూడెం వద్ద సమ్మక్క బ్యారేజి మీదుగా 8.23లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. మొత్తం 59గేట్ల ద్వారా వరదనీటి దిగువకు వదులుతున్నారు. దుమ్ముగూడెం వద్ద నదిలో వరద ప్రవాహం 9.19లక్షల క్యూసెక్కులకు పెరిగింది. మరోవైపున శబరి నదిలో వరదనీటి మట్టం 28అడుగులు పెరిగాయి. శబరి వరదప్రవాహం గోదావరిలో కలకలం భద్రాచలం వద్ద వరనీరుపోటేస్తుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 18518క్యూసెక్కుల నీరు చేరుతుండగా , ప్రాజెక్టులలో నీటి ప్రవాహం 16.19టికి చేరింది. శ్రీపాద ఎల్లంపల్లిలో నీటినిల్వ 7.88టికి పెరిగింది. కడెం ప్రాజెక్టులోకి 8785క్యూసెక్కుల నీరు చేరుతుండగా, గేట్లు తెరిచి 14229క్యూసెక్కుల దిగువకు వదులు తున్నాయి.

బిరబిరా కృష్ణమ్మ ..శ్రీశైలంకు లక్ష క్యూసెక్కులు:

ఎగువన జూరాల ప్రాజెక్టుకు వరదనీరు పోటెత్తింది. అన్ని గేట్లు తెరిచి వేయటంతో కృష్ణమ్మ భారీ వదరప్రవాహంతో శ్రీశైలం ప్రాజెక్టులోకి పరుగులు పెడుతోంది. దిగువనుంచి జలాశయంలోకి లక్షక్యూసెక్కుల నీరు చేరుతోంది. శ్రీశైలంలో నీటికి 41.70టికి చేరుకుంది. కర్ణాటకలో తుంగభద్ర ప్రాజెక్టు స్థాయికి చేరవుతోంది. ఎగువ నుంచి రిజర్వాయర్‌లోకి 1.11లక్షల క్యూసెక్కుల నీరు చేరుతుండగా, ప్రాజెక్టులలో నీటి నీటి స్థాయికి చేరువలో 80టికి పెరిగింది. ఇటు అల్మట్టిలోకి 1.24లక్షల క్యూసెక్కుల నీరు చేరుతుండగా గేట్ల ద్వారా 1.50లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నారాయణపూర్ జలాశయం కూడా స్థాయికి చేరడంతో దాదాపు 1.25లక్షల క్యూసెక్కులతో కలిపి మొత్తం 1.45లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు

# ఉజ్జయిని మహంకాళి అమ్మవారి సేవలో పోలీసు శాఖ...





హైదరాబాద్,ఆషాఢ మాసం బోనాల ఉత్సవాల సందర్భంగా శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి దేవాలయమునకు రాజకీయ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకోవటానికి వచ్చారు. హైదరాబాదు సిటి పోలీసు తరపున శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయము వద్ద కట్టుదిట్టమైన బారీ బందోబస్తు ఏర్పాటు చేసింది, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస రెడ్డి సిటీ బందోబస్తు ఏర్పాట్లను ప్రత్యక్షంగా ఉండి పర్యేవేక్షించారు. హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస రెడ్డి సతీమణితో అమ్మవారి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కొత్తకోట శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో సుమారు 1500 మంది పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. మహిళ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా షీ టీంలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసామని తెలిపారు. ఈవ్ టీజింగ్, గొలుసు, జేబు దొంగతనాలు జరగకుండా ప్రత్యేకమైన నిఘా ఏర్పాటు చేశామన్నరు. విక్రమ్ సింగ్ మాన్ ఐపీఎస్, పి విశ్వప్రసాద్ ఐపీఎస్ అడిషనల్

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com